## బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


## సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ ఇవ్వడం కుదరదు





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 172 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 19 జూన్ 2025




## ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

☛జి7 సదస్సులో ప్రధాని మోడీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ,18(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ప్రధాన శత్రువని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడాలో జరిగిన జీ7 సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్థించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు. ఏప్రిల్‌లో జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మానవత్వంపై జరిగిన దాడిగా మోదీ అభివర్ణించారు. మిగతావి 2లో





# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

☛జీఎస్‌ఈసీ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్

☛డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని వెల్లడి

☛తెలంగాణ రైజింగ్‌లో గూగుల్ తోడ్పాటు అవసరమన్న సిఎం

**హైదరాబాద్,18(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్‌ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు. 'గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని ఈ సందర్భంగా అన్నారు.. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలన్న లక్ష్యయంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం అన్నారు. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం'అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో గూగుల్ మొదటి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమే అని తెలిపారు. గూగుల్ ప్రారంభించినప్పటి మిగతావి 2లో

## సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు

☛పోలీసుల తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

☛కరికె కుంటయ్య కుటుంబానికి పరామర్శ



**సిరిసిల్ల,జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ హయాంలో సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు మారాయని పోలీసుల తీరు మారాయని సిరిసిల్ల శాసనసభ్యుడు, మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో ఆత్మహత్యకు పాల్పడిన మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ నాయకుడు కరికె కుంటయ్య మృతదేహనికి నివాళులు అర్పించి, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోనే మీడియాతో ఆయన మాట్లాడుతూ..బాధితులు తమకు న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్‌కు వస్తే వారిపైనే కేసులు నమోదు చేయడం సరికాదని అన్నారు. కరికవేణి కుంటయ్య తమ పార్టీ కార్యకర్త అని, ఈ నెల 16న హైదరాబాద్‌లో తనను ఎసిబి అధికారులు పిలిచినప్పుడు ఆయన హైదరాబాద్ వచ్చి తనకు ధైర్యం మిగతావి 2లో



## మావోలకు మరో ఎదురుదెబ్బ

☛రంపచోడవరం ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మృతి

☛మృతుల్లో అరుణ,గాజర్ల రవి, అంజు ఉన్నట్లు గుర్తింపు

**రంపచోడవరం, 18(పిసిడబ్ల్యూ న్యూస్):** మావోయిస్టులకు మరో భారీ ఎదరుదెబ్బ తగిలింది. మరో అగ్రనేత హతమయ్యాడు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. దేవీపట్నం మండలం కొండమొదలు అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టు కీలక నేతలు మృతి చెందారు. వీరిలో ఇటీవల మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత చలపతిరావు భార్య, స్పెషల్ జోన్ కమిటీ మిగతావి 2లో

## బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

●నేడు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలవనున్న సిఎం

●పోలవరం-బనకచర్లతో తెలంగాణకు అన్యాయం

●ఎంపిలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్





## ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త విషయాలు

☛4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్

☛విచారణ జరిగే కొద్దీ వెలుగు చూస్తున్న అక్రమాలు

**హైదరాబాద్,జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే కొన్ని పార్టీలు లేదా వ్యక్తులు ఎన్నికల పక్రియను ప్రభావితం చేస్తున్నారన్న నెపంతో, పలువురు కీలక రాజకీయ నాయకుల ఫోన్‌లు ట్యాప్ చేసినట్లు వెల్లడవుతోంది. తాజాగా ఈ కేసులో 4200 మందికి పైగా వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు ఎస్ఐబీ మిగతావి 2లో

## ఇక ఫాస్టాగ్ పాస్‌లు రానున్నాయి


☛3వేల పాస్‌తో 200 ట్రిప్పులు ఫ్రీ ☛కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటన




**న్యూఢిల్లీ,జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** ఫాస్టాగ్ యూజర్లకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కేవలం రూ. 3వేలు రీచార్జ్‌తో ఫాస్టాగ్ వార్షిక పాస్ అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రకటించింది. ఈ పాస్ తీసుకుంటే 200 ట్రిప్పుల వరకు ప్రయాణించే అవకాశం ఉన్నట్లు ఈ మేరకు కేంద్ర మంత్రి గడ్కరీ ఒక ప్రకటన విడుదల చేశారు. ఏడాదికి రూ. 3వేలు రీచార్జ్ చేసుకుని దేశంలో ఎక్కడైనా తిరిగే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఆగష్టు 15 నుంచి ఈ విధానాన్ని అమలులోకి తీసుకువస్తున్నట్లు గడ్కరీ ప్రకటించారు. ఇక ఈ పాస్ దేశవ్యాప్తంగా ఏ రహదారిపైన ప్రయాణించినా చెల్లుబాటు అవుతుంది. దేశంలో జాతీయ రహదారులపై నిర్బంధ రహిత ప్రయాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర మంత్రి ప్రకటించారు. వాణిజ్యేతర, వ్యక్తిగత వాహనాలకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ఎక్స్ లో పేర్కొన్నారు. ఫాస్ట్‌ట్యాగ్ అనేది ఒక చిన్న మిగతావి 2లో

## ఫాస్టాగ్ పాస్‌ల ఆలోచన భేష్

●గడ్కరీ ప్రకటనను స్వాగతించిన పవన్ కళ్యాణ్



**అమరావతి,జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** ఫాస్టాగ్ పాస్‌ల ఆలోచనను ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ స్వాగతించారు. ఇదో మంచి ముందడు గని అన్నారు. జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ల వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించడంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో దీన్నో గేమ్ ఛేంజర్‌గా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ నిర్ణయంతో ఫాస్టాగ్ వార్షిక పాస్ తీసుకురావాలన్న ప్రయాణికుల దీర్ఘకాలిక డిమాండ్‌కు పరిష్కారం లభించినట్లవుతుందని పేర్కొన్నారు. టోల్ చెల్లింపులను సరళీకృతం చేస్తూ.. ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఉపశమనం కలిగించేలా ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను అమలులోకి తీసుకొస్తున్నందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రూ. 3వేల వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థిక ఉపశమనం కలగడం మాత్రమే కాదు.. దేశ వ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, వివాద రహిత హైవే ప్రయాణం సాకారమవుతుందన్నారు. దీని ద్వారా టోల్ ఎ÷-లాజాల సమీపంలో నివసిస్తూ రెగ్యులర్‌గా ప్రయాణించే వారికి ప్రయోజనం మిగతావి 2లో

PCW తెలుగు దినపత్రిక
గురువారం 19 జూన్ 2025

# ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదన్నారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏదైనా దేశం ఉగ్రవాదానికి మద్దతిస్తే అందుకు ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మోదీ పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువగా బాధపడుతున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంక్షోభాలతో ముందుగా దెబ్బతినేది వారేనన్నారు. గ్లోబల్ సౌత్‌లో నెలకొన్న ఆందోళనలు, ప్రాధాన్యతలను ప్రపంచ వేదికపై లేవనెత్తడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తోందన్నారు. ఇక, ప్రధాని డీప్‌ఫేక్ గురించి కూడా మాట్లాడారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్న మోదీ.. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా స్పష్టమైన గుర్తు ఉండాలన్నారు. ఈ శతాబ్దంలో సాంకేతికతపై పరస్పర సహకారం అవసరమన్నారు. కృత్రిమ మేధస్సు చుట్టూ ఉన్న ఆందోళనలను పరిష్కరించి, ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మోదీ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సహా పలువురు ప్రపంచ నాయకులను కలిశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

# మావోలకు మరో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

సభ్యురాలు అరుణతో పాటు కేంద్ర కమిటీ సభ్యుడుయ గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఏవోబీ స్పెషల్ జోన్ కమిటీ ఏసీఎం అంజు ఉన్నట్లు గుర్తించారు. ఘటనాస్థలంలో మూడు ఏకే 47 రైఫిల్స్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. 2018లో డుంబ్రిగుడ సమీపంలో జరిగిన ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సివేరి సోమ హత్య కేసులో అరుణ నిందితురాలిగా ఉన్నారు. ఆమె స్వస్థలం విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం కరకవానిపాలెం. ఉదయ్‌పై రూ.25లక్షలు, అరుణపై రూ.20లక్షల రివార్డు ఉంది. మావోయిస్టుల మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తీసుకురానున్నారు. కాల్పులు జరిగిన ప్రాంతానికి మారేడుమిల్లి సీఐ, దేవీపట్నం ఎస్సై, పోలీసు సిబ్బంది బయల్దేరారు.

# ఫోన్ ట్యాపింగ్‌లో కొత్త విషయాలు

(మొదటి పేజీ తరువాయి)

మాజీ చీఫ్ ప్రభాకర్ రావుపై ఆరోపణలు వచ్చాయి. 2023 నవంబర్ 15 నుండి 30వ తేదీ మధ్యలోనే కనీసం 618 మంది నేతల ఫోన్లను ట్యాప్ చేశారట. ఇందులో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వైసీపీ నాయకులు కూడా ఉన్నారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్ రెడ్డి, కోటింరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి వంటి నాయకుల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం ట్యాప్ చేసినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ సహా అనేక పార్టీల కీలక నేతలు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ లక్ష్యంగా మారాయి. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) వేగంగా దర్యాప్తు కొనసాగిస్తోంది. నిన్న ఒక్కరోజే తొమ్మిది మంది సాక్షుల స్టేట్‌మెంట్‌లు రికార్డు చేశారు. అందులో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, గద్వాల మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఆమె భర్త తిరుపతయ్య, గాంధీ భవన్‌కు చెందిన నలుగురు ఉద్యోగులు ఉన్నారు. ఇవన్నీ మొబైల్ సర్వీస్ ప్రొవైడర్లు ఇచ్చిన ఆధారాలతో వెలుగులోకి వచ్చాయి. ఈ రోజు పీసీసీ అధికార ప్రతినిధి జయపాల్ రెడ్డి సిట్ ముందు హాజరై స్టేట్‌మెంట్ ఇచ్చారు. అదే విధంగా ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును కూడా విచారించారు.

# గాంధీభవన్‌లో వినతుల స్వీకరణ

## - సమస్యల పరిష్కారంపై మంత్రి తుమ్మల



**హైదరాబాద్,జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలోని పేద, బడుగు బలహీనవర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి గాంధీభవన్‌లో మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మంత్రి తుమ్మల తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు ప్రతివారం ఒక్కో మంత్రి గాంధీభవన్‌కు వచ్చి పేదల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. సమస్యలను బట్టి సంబంధిత జిల్లా కలెక్టర్లు, మంత్రులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు వివరించారు. గాంధీభవన్‌కు వెళితే తమ సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకం, విశ్వాసం కలిగించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గాంధీ భవన్ నుంచి వచ్చే ప్రతి అంశానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు సూచించినట్టు మంత్రి వెల్లడించారు.

# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

నుంచి ప్రపంచం మారిపోయిందని.. నేడు మన జీవితాలు పూర్తిగా డిజిటల్‌గా మారాయన్నారు. గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్‌గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతామని చెప్పుకొచ్చారు. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్ సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగిస్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఇది నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు. ఉపాధిని సృష్టించడంతో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్ధాంతమని.. ఈ విధానాన్ని తాను ఇష్టపడుతున్నట్లు తెలిపారు. గూగుల్‌లా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టిపెట్టి పనిచేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడికి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుందన్నారు. సెర్చ్‌లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుందని సీఎం రేవంత్ అన్నారు. దీనిని తెలంగాణ రైజింగ్ అని పిలుస్తామని... 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. గూగుల్ ఆఫీస్ పక్కన రెండున్నర ఎకరాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం స్టాల్స్ ఏర్పాటు చేశామని.. రైతులను సంపన్నులుగా తయారు చేయడంతో పాటు సంతోషంగా ఉంచాలను కుంటున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అందుకు గూగుల్ మద్దతు కావాలని.. తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలని కోరుకుంటున్నామన్నారు. గూగుల్, హైదరాబాద్ పాత స్నేహితులన్నారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గూగుల్ తన మొదటి కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. దాదాపు 7,000 మంది గూగుల్ ఉద్యోగులు నేడు హైదరాబాద్‌ను తమ ఇల్లుగా భావిస్తున్నా రన్నారు. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం ఇలా అనేక రంగాలలో గూగుల్‌తో కలిసి పనిచేస్తున్నామన్నారు. గూగుల్ ఒక వినూత్న సంస్థ, తమది ఒక వినూత్న ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించినట్లు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వాలు ట్రాన్స్‌జెండర్స్‌ని నిర్లక్ష్యం చేశాయన్నారు. జీహెచ్‌ఎంసీ కూడా వివిధ పనుల కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించుకుంటోందన్నారు. నాణ్యమైన విద్య తమ లక్ష్యమని.. ఇందుకోసం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రతీ సంవత్సరం 1.10 లక్షల ఇంజనీర్స్ కాలేజ్‌ల నుంచి వస్తున్నారని... చాలా మంది విద్యార్థులకు నైపుణ్యం ఉండడం లేదన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందరికీ ఆరోగ్యం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇవే తన ప్రధాన ఆవిష్కరణలన్నారు. 'గూగుల్ లాగానే, నా ప్రభుత్వంలో భాగస్వాములైన మహిళలు, యువత, రైతులు, పేదలు, మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, పిల్లలకు ఉన్నతమైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకుంటున్నాను. మనం కలిసి గొప్ప ప్రమాణాలను సృష్టిద్దాం. హైదరాబాద్‌లో మీ కొత్త సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు మరోసారి అభినందిస్తున్నాను. మేం గర్వపడేలా మీరు పనిచేస్తారని విశ్వసిస్తున్నాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఆసియా-పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత గూగుల్ మొదలుపెట్టిన రెండో సెంటర్ ఇది. ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఇది ఐదవది కావడం గమనార్హం. గతేడాది ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, హైదరాబాద్‌లో ఈ సెంటర్ ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రతా వ్యవస్థలు, ఆన్‌లైన్ సేఫ్టీ టూల్స్‌ను అభివృద్ధి చేయడంలో ఇది కీలకంగా పనిచేయనుంది. ప్రపంచ నిపుణులు, పరిశోధకులు ఇందులో భాగమవుతారు. ఈ కేంద్రం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర యువతకు లభించే అవకాశముంది. ఐటీ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకుపోతుందన్నది ఈ అభివృద్ధి సంకేతం.

# బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

- నేడు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలవనున్న సిఎం
- పోలవరం-బనకచర్లతో తెలంగాణకు అన్యాయం
- ఎంపిలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్



**హైదరాబాద్, జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** బనకచర్ల విషయంలో ఎపి దూకుడుకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌ని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల నేతృత్వంలోని బృందం కలవనుంది. బుధవారం సాయంత్రం గోదావరి-బనకచర్లపై ఎంపిలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపిలు, బిజెపి ఎంపిలు డికె అరుణ, రఘునందన్ రావు, బిఆర్ఎస్ ఎంపి రవిచంద్ర, ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. పోలవరం-బనకచర్ల విషయంలో ఎపి విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తోందని అన్నారు. ఎపి రిపోర్టుపై స్పందించాలని కేంద్రం తమని అడిగిందని తెలిపారు. పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. తను, సిఎం ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామని స్పష్టం చేశారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు పెద్ద దెబ్బ అని తెలిపారు. ఈ ప్రాజెక్టును పరిశీలించడం అంటే రాష్ట్ర హక్కులను కాలరాయడమే అని అన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును తిరస్కరించాలని కేంద్రానికి స్పష్టంగా చెప్పామని వెల్లడించారు. గోదావరి ట్రైబ్యునల్ అవార్డును బనకచర్ల ప్రాజెక్టు ఉల్లంఘిస్తుందని.. తెలంగాణకు అనుకూలమైన ఇచ్చంపల్లిని ఎపి వ్యతిరేకించిదని మండిపడ్డారు. అత్యవసరంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరామన్నారు. తెలంగాణ వాటా 968 టిఎంసిలలో కట్టుకొనే ప్రాజెక్టులను ఎపి వ్యతిరేకించిందని.. బనకచర్ల వల్ల మన వాటా జలాలకు కూడ భవిష్యత్తులో ఎదురుదెబ్బ తగులుతుందని అన్నారు. పూర్తయిన ప్రాజెక్టులకు అధిక కేటాయింపులను భవిష్యత్తులో ఎపి అడుగుతుందని పేర్కొన్నారు. దీనిపై కేంద్రానికి జనవరి 22న అభ్యంతరాలను చెప్పామన్నారు. అయితే ఎపి నుంచి డిపిఆర్ అందలేదని కేంద్రం సమాధానం ఇచ్చిందని తెలిపారు.

# సెటిల్‌మెంట్లకు అడ్డాలుగా పోలీస్ స్టేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పాడని తెలిపారు.ఆరోజు రాత్రికల్లా ఇంటికి తిరిగివచ్చిన తరువాత ఏమైందో గాని ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం అందడంతో మంచి వైద్యం అందించాలని పార్టీ నేతలకు సూచించానని అన్నారు.విషం తాగిన కుంటయ్య కిడ్నీలు ఫెయిలయ్యాయని, దురదృష్టవశాత్తు మంచి కార్యకర్తను కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. లోపల తుఫాన్ వంటి బాధలను దాచుకుని ప్రజల కోసం పనిచేసిన కుంటయ్య తనకు అన్యాయం జరుగుతోందని, తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని పోలీసులను ఆశ్రయిస్తే అతనిపైనే కేసు నమోదు చేయడం దారుణమని మండిపడ్డారు. పోలీసుల తీరుతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైన కుంటయ్య ఆత్మహత్యకు పాల్పడ్డాడని అన్నారు. పోలీసులు సివిల్ తగాదాల్లో జోక్యం చేసుకోవడం మంచిది కాదన్నారు. ప్రభుత్వం పోలీసుల తీరును అదుపులో పెట్టాలన్నారు. కుంటయ్య పెద్దకర్మ వరకు అయ్యే అన్ని ఖర్చులు పార్టీయే భరిస్తుందని అన్నారు. మృతుడి కుటుంబానికి అన్నిరకాలుగా తాము అండగా ఉంటామన్నారు. అతని ఇద్దరు పిల్లల చదువులు, పెళ్లిళ్లు అన్నీ పార్టీ చూసుకుంటుందని భరోసా ఇచ్చారు.మాజీ ఎంఎల్ఏ సుంకె రవిశంకర్, జడ్పి మాజీ ఛైర్మన్ తుల ఉమ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పాల్గొన్నారు.

# ఏకశిలానగర్ లేఅవుట్‌ను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

**హైదరాబాద్,జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కొర్రెముల రెవెన్యూ పరిధిలోని ఏకశిలానగర్ లేఅవుట్‌ను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. పైసా పైసా జమచేసి పిల్లల భవిష్యత్ కోసం ఇంటి స్థలాలు కొనుగోలు చేస్తే.. స్థిరాస్తి వ్యాపారి వెంకటేశ్ అనే వ్యక్తి కబ్జాలకు పాల్పడుతున్నారంటూ పలువురు కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన హైడ్రా కమిషనర్ ఏకశిలానగర్ లేఅవుట్‌ను పరిశీలించారు. ఇంటిస్థలం చుట్టూ ప్రహరీ నిర్మించుకున్నారని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. రెండ్రోజుల్లో ఇరువర్గాలతో భేటీ ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకుంటామని రంగనాథ్ పేర్కొన్నారు.

# సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ ఇవ్వడం కుదరదు

- ఎసిబికి లేఖ ద్వారా కెటిఆర్ స్పష్టీకరణ



**హైదరాబాద్,జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** సెల్‌ఫోన్ అప్పగించాలన్న అంశంపై ఏసీబీ నోటీసుకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ లేఖ ద్వారా సమాధానం పంపారు. తన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించే ఈ చర్యను అంగీకరించేది లేదని తెలిపినట్లు సమాచారం. ఫార్ములా-ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్ ఇవ్వాలని ఏసీబీ అధికారులు ఆదేశించారు. సెల్‌ఫోన్ స్వాధీనం ప్రాథమిక హక్కులకు, వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తుందని, ఇదే విషయాన్ని సుప్రీంకోర్టు కూడా చెప్పిందని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు. ఏసీబీ అధికారుల ఆదేశాలపై కేటీఆర్ తన న్యాయవాదులతో చర్చించారు. అనిశా అధికారులు ఆదేశించినట్లుగా మొబైల్ ఫోన్‌ను, ల్యాప్‌టాప్‌ను వారికి ఇవ్వాల్సిన అవసరం లేదని న్యాయవాదులు కేటీఆర్‌కు చెప్పినట్టు సమాచారం.

# ఇక ఫాస్టాగ్ పాస్‌లు రానున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్. ఇది రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ సాంకేతికతను ఉపయోగించి వాహనాల టోల్ రుసుములను ఆటోమేటిక్‌గా చెల్లించడానికి వీలు కల్పిస్తుంది. దీనిని వాహనం విండ్‌స్క్రీన్‌పై అటాచ్ చేసుకుంటారు. టోల్ ఎలాజాల వద్ద ఎక్కువ సేపు ఆగకుండా టోల్ చెల్లించడానికి అనుమతిస్తుంది. అయితే, ఈ ఇయర్ పాస్‌తో టోల్ ఎ÷-లాజాల వద్ద వేచి ఉండే సమయం తగ్గిపోతుంది. దీంతో ప్రయాణం మరింత సులభతరం అవుతుంది. అంతేకాకుండా ఆర్థికంగా కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

# ఫాస్టాగ్ పాస్‌ల ఆలోచన భేష్

(మొదటి పేజీ తరువాయి)

కలుగుతుందని పేర్కొన్నారు. వారికి సమయంతో పాటు భారం కూడా తగ్గుతుంద న్నారు. ఈ నిర్ణయం నితిన్ గడ్కరీకి మోదీ సారథ్యంలోని ప్రజా పాలన పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించిన విషయం తెలిసిందే. రూ.3 వేలు చెల్లించి ఈ పాస్ తీసుకోవాల్సి ఉంటుందని ఆయన 'ఎక్స్'లో చేసిన పోస్టును పవన్ రీట్వీట్ చేస్తూ పైవిధంగా స్పందించారు. అయితే కార్లు, జీపులు, వ్యాన్లు వంటి నాన్- కమర్షియల్ వాహనాలకు వర్తించేలా కేంద్రం ప్రకటించిన ఈ పాస్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పలు నిబంధనలు ఉండే అవకాశముంది.

# బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణ

- హైదరాబాద్ అనుకూలమనన్న సిఎం రేవంత్

**హైదరాబాద్,జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ సంస్థను విస్తరించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్, బెంగుళూరు డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు అనుకూలమైనవని రేవంత్ వివరించారు. ఇప్పటికే హైదరాబాద్ లో డిఫెన్స్ కు సంబంధించి వివిధ సంస్థలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ఎండీ / సీఈవో డా, జైతీర్థ ఆర్. జోషి, బ్రహ్మోస్ హైదరాబాద్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ సూరంపూడి సాంబశివ ప్రసాద్, డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జీ.ఏ. శ్రీనివాస మూర్తి, తదితరులు సీఎంతో భేటీ అయ్యారు. దేశంలో పెట్టుబడులకు తెలంగాణ అనుకూల ప్రదేశమని చెప్పారు.బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణకు తెలంగాణ, హైదరాబాద్‌ను ఎంచుకోవాలని, ప్రభుత్వం వైపు నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. సీఎం వాదనలపై బ్రహ్మోస్ ఏరోస్పేస్ బృందం సానుకూలంగా స్పందించింది. ఈ భేటీలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.



# పెన్షన్ దారులకు ఆశనిపాతంలా కేంద్ర చట్టం!

**• రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం, వరంగల్ జిల్లా కార్య వర్గం**

**హనుమకొండ, జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం రూపొందించిన చట్టం పెన్షన్ దారులకు ఆశనిపాతంలా మారనుందని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ తెలిపారు.కేంద్ర ప్రభుత్వం మార్చి మాసంలో పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి ఆమోదింప జేసిన ఈ చట్టంతో దేశ వ్యాప్తంగా పెన్షన్ దారులు పలు సమస్యలను ఎదుర్కొననున్నారని ఇందుకు వ్యతిరేకంగా బహుముఖ పోరాటాలకు,ఆందోళనలకు సిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. బుధవారం జిల్లాలోని అసోసియేషన్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్ మాట్లాడుతూ.. ఈ చట్టాన్ని తక్షణమే ఉపసంహరించు కోవాలని ,ఇప్పటికే అల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసిందని, సంతకాల సేకరణ చేయాలని పిలుపు నిచ్చిందని ఆయన






తెలిపారు. ఆ పిలుపుకు అనుగుణంగా పెన్షన్ దారులు ఐక్యంగా కదిలి చట్ట రద్దు కోసం జరిగే పోరాటాలలో పాలుపంచు కోవాలని రామ మనోహర్ విజ్ఞప్తి చేశారు. పదవీ విరమణ బకాయిలను సత్వరమే విడుదల చేయాలని, పెన్షనర్ల కు డి ఆర్ ను నగదు గా చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశ అధ్యక్షులు కర్రు సుధీర్ బాబు మాట్లాడుతూ.. పెన్షనర్లకు వైద్య సదుపాయం వుందని చెపుతున్న, అది అమలులో సాధ్యం కావడం లేదని,అన్ని కార్పొరేట్ హాస్పిటల్ లలో నగదు రహిత వైద్యం అందజేయాలని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి యన్ సదానందం మాట్లాడుతూ.. ఐక్య ఉద్యమాలు మాత్రమే సమస్యల పరిష్కారానికి దోహద పడతాయని అన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మ వీరయ్య మాట్లాడుతూ.. పి ఆర్ సి ని జూలై 2023 నుండి అమలు పరుస్తూ, బకాయిలను నగదు గా చెల్లించాలని కోరారు. మార్కెట్ కమిటీ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు నాగపురి సారయ్య మాట్లాడుతూ.. ఐక్య ఉద్యమాలలో ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయుటకు ముందుంటామని తెలిపారు.90 మంది పెన్షనర్లు పాల్గొన్న ఈ సమావేశంలో యస్ రాజయ్య, యన్ రవీందర్, ఎ వనజ, జ్యోతి రమణి , పెద్దన్న, కుమారస్వామి, భిక్షపతి, యుగేందర్, కృష్ణమూర్తి, స్వామి, హనుమంత రావు, సుధాకర్ , సూర్యప్రకాశ్ , రాజేందర్, రమేష్, కృష్ణకుమార్,బేతి రమేష్, బల రాములు తదితరులు చర్చలలో పాల్గొనగా, మధుసూదన్ రావు, వందన సమర్పణ చేశారు.



## కడుపునొప్పి భరించలేక ఒక వ్యక్తి ఆత్మహత్య

**గంగాధర,జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం కొండయ్య పల్లి గ్రామానికి చెందిన రేండ్ల రామస్వామి వయస్సు 74 అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడేవాడు.అతనికి మోకాలు చిప్ప నొప్పులు కూడా ఉండేవి. అయితే తేదీ 16/06/2025 రోజున తీవ్రమైన కడుపునొప్పి భరించలేక ఎన్ని ఆసుపత్రులు తిరిగిన తగ్గట్లేదు అని జీవితంపై విరక్తి చెంది ఉదయం 9 గంటలకు ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉన్న గడ్డి మందు త్రాగి ఆత్మహత్యా యత్నం చేసుకున్నారు. ఇంట్లోనీ కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ నిన్న అనగా 17 /06/2025 రోజున రాత్రి 11 గంటలకు సమయానికి చికిత్స పొందుతూ మరణించాడు.అని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గంగాధర ఎస్సై బి వంశీకృష్ణ తెలిపారు.

# యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలి

**• అధిక సంఖ్య ఉన్న కులాలను విస్మరించడం దారుణం • సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి • నామినేటెడ్ పోస్టుల్లోనూ అవకాశం కల్పించాలి**

**• ఈనెల 30న యాదవుల ఆత్మగౌరవ సభ..యాదవ బిడ్డలంతా భారీగా తరలిరావాలి**

**• కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్**





**హనుమకొండ, జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):**దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించడమే కాకుండా, రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న యాదవ జాతికి కేబినెట్ లో చోటు లేకపోవడం సిగ్గుచేటని, ఇప్పటికైనా క్యాబినెట్ లో యాదవులకు మంత్రి పదవి కేటాయించాలని అఖిల భారత యాదవ సంఘం సభ్యుడు, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. బుధవారం హన్మకొండ రాంనగర్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అఖిల భారత యాదవ సంఘం సభ్యులు రాజారాం యాదవ్, గోవర్ధన్ యాదవ్, సుందర్ రాజ్ పాల్గొన్నారు. ఈనెల 30న హైదరాబాదులో జరిగే యాదవుల ఆత్మగౌరవ సభకు భారీసంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు. అనంతరం కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు లేరు అనే సాకుతో యాదవ జాతిని వెనకబాటుకు గురిచేయవద్దని, వెంటనే మంత్రి పదవి కేటాయించాలని కోరారు. ప్రతీ జిల్లాలో, నియోజకవర్గంలో యాదవ కులస్తులు ఆవేదనతో ఉన్నారని చెప్పారు. నీతికి, నిజాయితీకి ప్రతీక యాదవ జాతి అని చెప్పే కాంగ్రెస్ పెద్దలు తక్షణమే మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మంచి మనస్సుతో అలోచించి కులానికి పదవి కల్పించాలని విన్నవించారు. ఈనెల 30వ తేదీన యాదవుల ఆత్మగౌరవ సభ ఇందిరా పార్క్ లో నిర్వహిస్తున్నామని, యాదవ బిడ్డలంతా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునించారు. ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా..రాజారాం యాదవ్ యాదవ జేఏసీ ఆధ్వర్యంలో జూన్ 30న ఇందిరా పార్క్ లో యాదవ ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని రాజారాం యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కనివిప్పు కలిగేలా ఈ సభ ఉండబోతోందని పేర్కొన్నారు. సభను విజవంతం చేయడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా యాదవులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో యాదవులకు మంత్రి పదవి లేకపోవడం దుర్మార్గపు చర్య అని అభివర్ణించారు. హిందూ జాతికి భగవద్గీతను అందించిన జాతి యాదవ జాతి అని, తెలంగాణలో గోల్కొండను నిర్మించిన చరిత్ర యాదవ జాతిదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ నింపబోయే కేబినెట్ పదవుల్లో యాదవ జాతికి పెద్ద పీట వేయాలని కోరారు. అలాగే జనాభా ధమాషా పద్దతిలో యాదవులకు రావాల్సిన నామినేటెడ్ పదవులు ఇవ్వాలన్నారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో జరిపిన సమగ్ర కుటంబ సర్వేలో ముస్లింలు లేకుండా బీసీలు 52% ఉన్నారని, కానీ ఇప్పుడు ముస్లింలను కలుపుకొని 56% బీసీలు ఉన్నారు అని చెప్పడం సిగ్గుచేటన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42% స్థానిక సంస్థల్లో బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు. యాదవులు, మున్నూరుకాపులు లేని మంత్రి మండలి ఉండటం బాధాకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ కు మున్నూరుకాపులు కే కేశవరావు, డీఎస్ లాంటి వారు ఎన్నో సేవాలు చేశారని చెప్పారు. బీసీలకు మంత్రి మండలిలో సమూచిత స్థానం కల్పించాలని బీసీ కులాల లెక్కన 9 మందికి చోటు కల్పించాలని కోరారు. యాదవులు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న రెండో విడత గొర్రెల పంపిణీని వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం గోవర్ధన్ యాదవ్ మాట్లాడుతూ.. చరిత్రలో యాదవులు లేకుండా మంత్రి మండలి లేదని, యాదవ మంత్రి లేకుండా పాలన చేస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. యాదవులను మరిచిపోతే కచ్చితంగా తగిన మూల్యం చెల్లిస్తారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మా సత్తా చాటుతామని హెచ్చరించారు. మేకల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు మొదటి అడుగు వేసి ఓట్లు వేసింది యాదవ జాతి బిడ్డలేనని గుర్తు చేశారు. యాదవులకు మంత్రి పదవి ఇవ్వకపోవడంలో కాంగ్రెస్ ఉద్దేశం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ యాదవ్, గీరబోయిన రాజయ్య యాదవ్,మేకల కృష్ణ యాదవ్, మాదం రజనీ కుమార్, సిద్దిరాజు యాదవ్, గంద్రకోట రాకేష్ యాదవ్, పృధ్వీ యాదవ్, ప్రమోద్ యాదవ్, సాయి యాదవ్, రాజు యాదవ్, బండి పర్వతాలు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పులి ఆంజనేయులు గౌడ్‌ను పరామర్శించిన పొన్నం రవిచంద్ర, కాంగ్రెస్ నేతలు..

**కరీంనగర్ టౌన్, జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ తండ్రి ఇటీవల అకాల మరణం చెందడం పట్ల నేడు కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు, గద్దర్ అవార్డు గ్రహీత మంత్రి పొన్నం ప్రభాకర్ సోదరులు పొన్నం రవిచంద్ర నేడు పలువురు కాంగ్రెస్ నేతలు కలిసి రామడుగు మండలం చిప్పకుర్తి గ్రామంలోని పులి ఆంజనేయులు గౌడ్ నివాసానికి వెళ్లి వారి తండ్రి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి పరామర్శించడం జరిగింది. పొన్నం రవిచంద్రతో పాటు కాంగ్రెస్ నేతలు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పడాల స్వామి గౌడ్, యాగండ్ల అనిల్ కుమార్ ఉన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం

**• అర్హులైన పేదలకే సంక్షేమ పథకాలు**

**• నియోజకవర్గ అభివృద్దే నాకున్న ఏకైక ఎజెండా**







**హనుమకొండ, జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):**నియోజకవర్గంలో ఏ మండలానికి ఎం కావాలి, ఏ గ్రామానికి ఎం కావాలి అని వారి అవసరాలను గుర్తించి పనులు మంజూరు చేస్తూ ముందుకు వెళు న్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో కస్తూరిభా గాంధీ పాఠశాలలో 25లక్షల ఎస్డిఎఫ్ నిధులతో నిర్మించిన సిసి రోడ్డు, 3లక్షల 50వేల ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన హై మాస్ లైట్లను అలాగే ముప్పారం గ్రామంలో 27లక్షల కూడా నిధులతో నిర్మించిన సిసి డ్రైన్, 20లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ధర్మసాగర్ మండలం ముప్పారం శివారులోనీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎంపీ డా.కాడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు.వంటగదిలో భోజనం, బియ్యం, కూరగాయలతో పాటు వంట సరుకులు, వసతులను పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మమేకమై వారితో ముచ్చటించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతిలో 10/10 సాధించిన విద్యార్థులకు ఉచితంగా ఇంటర్ విద్యను అందిస్తానని వారిని ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థినిలకు పౌష్టికాహారం అందించాలని వారు సూచించారు.అలాగే ముప్పారం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం గత 15ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోలేదని, గత పాలకులు ఏనాడూ అభివృద్ధి గురించి పట్టించుకోలేదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి ప్రతీ క్షణం నియోజకవర్గంపైనే నా ఆలోచన ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో 800కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చానని, స్వయంగా ముఖ్యమంత్రి గారే వచ్చి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని ఇపుడు పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తూ ముందుకు వెళ్తున్నాని తెలిపారు. ఈ రోజు ముప్పారం గ్రామంలో సుమారు 80లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించుకున్నామని అన్నారు. కేజీబీవి పాఠశాలలో 25లక్షల సిసి రోడ్డు, 3లక్షల 50రూపాయలతో హైమాస్ లైట్ల ప్రారంభోత్సవం అలాగే ముప్పారం గ్రామంలో 27లక్షల సిసి డ్రైన్, 20లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభించుకున్నామని తెలిపారు. అలాగే ముప్పారం గ్రామానికి 35 ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే మరో 35ఇల్లు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు వీలైనంత తొందరగా నిర్మాణం పూర్తి చేసుకోవాలని, బిల్లుల ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎక్కడా ఎలాంటి అవినీతికి ఆస్కారం లేదని స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా ఎవరికీ ఇవ్వాల్సిన అవసరం లేదని అర్హత ఉన్నవారికి కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలోనే నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పేద వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. నాకున్న ఏకైక ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని నిజాయితీగా, అవినీతి లేని పాలన అందించాలన్నదే లక్ష్యం అని తెలిపారు. అందుకు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం, ఆశీస్సులు నాపై, కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలని కోరారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకు వెళుతుందని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. నిరుపేదలకు ఉండేందుకు నీడ కల్పించడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. మాట తప్పని మడమ తిప్పని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుపేద వర్గాలకు కూడు, నీడ కల్పిస్తుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలకు అన్యాయం జరిగిందని విమర్శించారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. మిగులు రాష్ట్రంగా ఏర్పాటైన తెలంగాణను బీఆర్ఎస్ సర్కార్ అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. కాంగ్రెస్ వచ్చాక ప్రతి నెలా వడ్డీలు కడుతూనే సంక్షేమ పథకాలను సైతం కొనసాగిస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రైతులకు రుణమాఫీ, సన్నబియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణంతో పాటు యువతకు 59 వేల ఉద్యోగాలు ఇచ్చామ న్నారు. ఈ స్థాయిలో ప్రజా సంక్షేమానికి కృషి చేసిన రాష్ట్రం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపుని చ్చారు. డీఈవో వాసంతి, డీఎంహెచ్వో అప్పయ్య, పీఆర్ డీఈ శ్రీనివాస్, తహసీల్దార్ సదానందం, ఎంపిడివో అనిల్, ఏఈలు, మెడికల్ ఆఫీసర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## హనుమకొండ జిల్లా కలెక్టర్‌ను కలిసిన వరికెల కిషన్ రావు

**పరకాల, జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరీష్ ని, బుధవారం తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు, ఎలకతుర్తి మండల ప్రధాన కార్యదర్శి మాధవరావు లు మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీరోలు మండల కేంద్రంలో దారుణ హత్య



**మహబూబాబాద్, జూన్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మండల కేంద్రంలో దారుణమైన హత్య చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారంసీరోల్ గ్రామస్తుడైన వల్లపు కృష్ణ (43) కి అతని చిన్న తమ్ముడు మహేష్, రెండవ తమ్ముడు నరేష్ ముగ్గురు మధ్య చాలా కాలం నుండి ఆస్తి తగాదాలు ఉన్నాయి. బుధవారం మధ్యాహ్నం ఆస్తి విషయంలో జరిగిన సంఘర్షణలో అతని ఇద్దరు తమ్ముళ్లు కలిసి కృష్ణని కత్తితో దారుణంగా నరికి చంపారు .ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కురవి,సీరోలు మండలాల విద్యార్థులు స్పోర్ట్స్ స్కూలుకు ఎంపిక



**కురవి, జూన్ 18(పి.సి.డబ్ల్యూ న్యూస్):** 19.06.2025 గురువారం రోజున ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కురవిలో కురవి సీరోలు మండలాల విద్యార్థులు తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో 4వ తరగతిలో ప్రవేశాల కొరకు ఎంపికల కోసం రెండు మండలాల విద్యాశాఖ అధికారులు బాలాజీ, లచ్చిరాం లు ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ వహీద్ ఆధ్వర్యంలో సమావేశంలో ఇట్టి విషయాన్ని తెలిపారు. ఇందులో రెండు మండలాలకు చెందిన ప్రభుత్వ ప్రైవేటు అన్ని యాజమాన్యాలకు చెందిన పాఠశాల విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు రాగం వీరభద్రం, పిల్లి కమల్ కిషోర్, పిల్లి కాశీనాథ్, ధార సునిల్, భారతి మొదలగు వారు పాల్గొన్నారు.

## గద్దర్ అవార్డు గ్రహీతను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు...

**రామడుగు,జూన్18(పీసీడబ్ల్యూ న్యూస్):** గద్దర్ అవార్డు గ్రహీత సీనియర్ జర్నలిష్ట పొన్నం రవిచంద్రను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. పడాలస్వామి గౌడ్ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ అనీల్ గౌడ్ ఆలయ కమిటీ చైర్మన్ పంజాల శ్రీనివాస్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జెనరల్ సెక్రటరీ గ్రామ శాఖ అధ్యక్షులు కర్నె శ్రీను మైనార్టీమండల అధ్యక్షులు ఎండి. ఆసిఫ్ పొన్నం సత్యనారాయణ పొన్నం మల్లేశం జెట్టిపెల్లి వీరయ్య యామ రాయనర్సు పాల్గొన్నారు.



## కూచిపూడి కళాకారిణి నిర్వి రెడ్డిని అభినందించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...



**హుజురాబాద్,జూన్18(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజరాబాద్ పట్టణానికి చెందిన ఐదవ తరగతి విద్యార్థిని, కూచిపూడి కళాకారిణి నిర్విరెడ్డి ని బుధవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అభినందించి సన్మానించారు. తూర్పు గోదావరి జిల్లాలో జూన్ 12 నుండి 15 వరకు జరిగిన కూచిపూడి నృత్య పోటీల్లో నిర్విరెడ్డి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ మేరకు కూచిపూడి పోటీలు నిర్వహించిన రాజమండ్రి శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్ర నిర్వాహకులు నిర్వి రెడ్డికి ప్రథమ స్థానంలో నిలిచిన సర్టిఫికెట్ తో పాటు, మెమొంటోను ప్రధానం చేశారు. హుజురాబాద్ వాస్తవ్యులైన కూచిపూడి కళాకారుని నిర్విరెడ్డి, ఆమె తల్లిదండ్రులు మహేందర్ రెడ్డి, వినోదలు బుధవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రాచీన కళలో అతి ప్రాముఖ్యమైన కూచిపూడి లో నిర్విరెడ్డి రాణించడం, రాజమండ్రిలో జరిగిన పోటీల్లో ప్రథమ విజేతగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. కూచిపూడి లో నిర్వి రెడ్డి మరింత ఉన్నత స్థానానికి వెళ్లాలని, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో సైతం పాల్గొని తగిన గుర్తింపు తెచ్చుకోవాలని నిర్విరెడ్డికి సూచించారు. బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు చిదురాల రాణి శ్రీనివాస్ బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**● గంగాధర ఎస్సై వంశీ కృష్ణ**



**గంగాధర, జూన్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని లక్ష్మీదేవి పల్లె గ్రామంలో గంజాయి డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల నిర్మూలన పై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని గంగాధర ఎస్సై వంశీ కృష్ణ అన్నారు. గంగాధర మండలం నరేంద్ర విద్యాలయం లో విద్యార్థులకు మాదక ద్రావ్యల నిర్మూలన సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎక్కడైనా అనుమానస్పదంగా వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ బానిస అయితే అనారోగ్యం బారిన పడుతారని అన్నారు. అనవసరమైన ఫోన్ కాల్స్, బంధువులు జబ్బుపడ్డారని, ఇబ్బందుల్లో ఉన్నారని ఫోన్ వస్తే నమ్మవద్దని అన్నారు. వెంటనే పోలీసులకు పిర్యాదు చేయాలి అన్నారు. మెసేజ్, లింక్ వంటివి ఓపెన్ చేయవద్దన్నారు. ఈకార్యక్రమంలో ట్రైనీ ఎస్సై స్వాతి, పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం, గోపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సదాశివ పల్లి శివాలయం వద్ద బోర్‌వెల్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్...



**కరీంనగర్,జూన్18(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థ 7వ డివిజన్ పరిధిలో గల సదాశివపల్లిలోని శివాలయానికి కేంద్రమంత్రి బండి సంజయ్ బోర్ వెల్ వేయించారు. శివాలయం కు నీటి సమస్య ఉండడంతో స్థానిక ప్రజలు ఇటీవల ఏడవ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ , బీజేపీ నేత తోట సాగర్ దృష్టికి సమస్యను తీసుక వెళ్లారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లి శివాలయానికి బోర్ వెల్ వేయించడానికి తోట సాగర్ కృషి చేశారు. శివాలయానికి వచ్చే భక్తుల నీటి అవసరాల సౌకర్యార్థం అడిగిన వెంటనే బోరు వేయించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు ఏడవ డివిజన్ సదాశివ పల్లి ప్రజల పక్షాన తోట సాగర్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత తోట సాగర్ తోపాటు కోటి నర్సింహారెడ్డి, రాజశేఖర్, సంపత్, సంజీవ్, శ్రీనివాస్, సతీష్, సంతోష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం కోసం మండల బిజెపి నాయకుల ధర్నా

**గంగాధర, జూన్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో గంగాధర మండల బీజేపీ శాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గారి ఆధ్వర్యంలో, నూతన బ్రిడ్జి నిర్మాణం కోసం ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్ మాట్లాడుతూ."గత ఎన్నికల ముందు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లక్ష్మీదేవిపల్లి బ్రిడ్జి నిర్మాణం కోసం, గెలిచిన వెంటనే నిధులు మంజూరు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్రిడ్జి నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కానీ గెలిచిన తరువాత ఆ హామీని మర్చిపోయారు. ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారు అని అన్నారుప్రతి సంవత్సరం వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించాలి అని డిమాండ్ చేస్తున్నాం. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేకపోతే మరోసారి మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి మరింత భారీగా ఆందోళనలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాము" అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి, మల్యాల వినయ్ సాగర్ (జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి), జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు వినుకొండ నరసింహారెడ్డి, గాలిపల్లి శ్రీనివాస్, దాసరి ఆంజనేయులు, సత్యనారాయణ, వినోద్ తదితరులు, వివిధ గ్రామాల ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సాయుధ పోరాట యోధురాలు శాఖమూరి సుగుణ మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**● తాటిపాముల వెంకట్రాములు**



**హనుమకొండ, జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న పోరాట యోధురాలు శాఖమూరి సుగుణ(91) ఆదివారము రాత్రి హైదరాబాదులోని సి ఆర్ వృద్ధాశ్రమంలో కన్నుమూయడం అత్యంత బాధాకరమని సిపిఐ వరంగల్ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి, బి కె యం యు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తెలిపారు. సుగుణ ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు దివంగత ఎస్వీకే ప్రసాద్ సతీమణి. ఎస్ వి కే ప్రసాద్ తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర వహించారని, వారితో పాటు వారి సతీమణి సుగుణ ఆ పోరాటంలో చురుకుగా పాల్గొన్నదన్నారు. ఎస్ వి కే ప్రసాద్ భారత కమ్యూనిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా 1953 నుండి 1961 వరకు బాధ్యతలు నిర్వహించి జిల్లాలో పేద ప్రజలకు భూమికోసం భుక్తి కోసం అనేక పోరాటాలకు నాయకత్వం వహించారన్నారు. 1957 లో చెన్నూరు శాసనసభ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై శాసనసభలో ప్రజా వాణిని వినిపించారన్నారు. భర్త అడుగు జాడలలో పయనిస్తూ కార్మిక కర్షక ఉద్యమాలలో సుగుణ పాల్గొన్నారని, మహిళా హక్కుల కోసం మహిళా సమాఖ్య నాయకత్వన అనేక ఉద్యమాలు నడిపారన్నారు.వీరికి ఇద్దరు కుమారులు ,ఒక కుమార్తె ఉన్నారు. కొన ఊపిరి ఉన్నంతవరకు తాను నమ్మిన సిద్ధాంతం కోసం పాటుపడిన సుగుణ మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజా పోరాటాలకు తీరనిలోటని జోహార్లు అర్పించారు. ఆ వీరనారి ఆశయమైన సమ సమాజ స్థాపన కోసం యువతీ యువకులు ప్రతినబూనాలని, అదే ఆమెకు నిజమైన నివాళులు కాగలవన్నారు. సుగుణ మృతి పట్ల వెంకట్రాములు ప్రగాఢ సంతాపాన్ని వారు కుటుంబ సభ్యులకు సానుభూతిని ఆ సంతాప ప్రకటనలో తెలియజేశారు.

## నగరంలోని డంప్ యార్డ్ తరలింపు కోసం ఆల్కపూరి వాసుల వినూత్న నిరసన...



**కరీంనగర్,జూన్18(పీసీడబ్ల్యూ న్యూస్):** నగరం లోని డంప్ యార్డ్ వలన శివారు కాలనీలు చాలా ఇబ్బందులను ఎదురుకుంటున్నారు ముఖ్యంగా ఆల్కపూరి కాలనీ లోని ప్రజలు పొగ వలన శ్వాశ కోశ వ్యాధులకు గురి అవుతున్నారు, డంప్ యార్డ్ తరలింపు కోసం ఎన్ని విజ్ఞప్తులు ఇచ్చిన ప్రభుత్వ అధికారుల నుండి కానీ రాజకీయ నాయకుల నుండి కానీ ఎలాంటి హామి రావట్లేదు అందుకే ఆల్కపూరి కాలనీ కిట్టి మహిళలు రాబోయే ఎలక్షన్స్ లో ఓటు వేయబోము అని "ఓటు లేదు – మాకు ఊపిరి కావాలి అనే స్లోగన్ తో ముందుకు వొచ్చి దంపయార్డ్ తరలింపు హామీ వచ్చేవరకు రాబోయే ఎలక్షన్స్ లో ఓటు హక్కు వినియోగించము అని కాలనీ లోని ఇండ్లలో పోస్టర్స్ ని అంటించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మునిపల్లి ఫణిత, సరళ, భాగ్య లక్ష్మి, శోభ, శ్యామల, సుమతి, అన్నపూర్ణ, శ్రీలత,పద్మ, లావణ్య మరియు కిట్టి మహిళలు పాల్గొన్నారు.

## కమలాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగుల పంపిణీ...



**హుజురాబాద్,జూన్18(పీసీడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిరుపేదల నివాసాల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు కృషితో మంజూరు అయిన కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన 100 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్ చేతుల మీదుగా అందించడమైనది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇండ్లను చూశాము మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఇందిరమ్మ ఇండ్లను చూస్తున్నామని ఈ సందర్భంగా ఇందిరమ్మ లబ్ధిదారులు పేర్కొంటూ, నిరుపేదల కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీ వెంట నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు వెంట నడుస్తామని ఆనంద భాష్పాలతో తెలిపినారు. మార్కెట్ డైరెక్టర్ కిన్నర కృష్ణమూర్తి మాజీ ఉపసర్పంచి మౌటమ్ రమేష్ బాబు అన్నార్ అశోక్ చేరాల రోహిత్ వైనాల సాంబయ్య ఆడెపు విజయ తదితరులు పాల్గొన్నారు.

## భార్యతో గొడవపడి కెనాల్‌లోకి దూకిన యువకుడు

**హుజురాబాద్,జూన్18(పీసీడబ్ల్యూ న్యూస్):** భార్యతో జరిగిన ఘర్షణ నేపథ్యంలో ఓ యువకుడు హుజురాబాద్ పట్టణంలోని కెనాల్‌లోకి దూకిన సంఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన యువకుడిని స్థానికుల సహాయంతో రక్షించి ఆసుపత్రికి తరలించారు.బంధువులు తెలిపిన వివరాల ప్రకారం, నల్గొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన 26 ఏళ్ల శివరాత్రి సైదులు, గత కొంతకాలంగా హుజురాబాద్‌లో బావులు తవ్వే పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఇటీవల భార్యతో సైదులుకు గొడవ జరిగింది. ఈ క్రమంలో, సైదులు భార్య సోదరుడు వచ్చి బెదిరించడంతో అతను తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. కోపోద్రిక్తుడై సమీపంలోని కెనాల్‌లోకి దూకేశాడు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కెనాల్‌లో అపస్మారక స్థితిలో ఉన్న సైదులును స్థానికుల సహాయంతో బయటకు తీసి హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సైదులుకు తీవ్ర గాయాలైనట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**• ఒక్క ఏడాదిలోనే 21వేల కోట్ల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది • పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం • డిసిసి బ్యాంక్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి- దేశ చరిత్రలో ఏకకాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే • డీసీసీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి • డిసిసి బ్యాంకు నూతన బ్రాంచ్, గోదాంను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**









**హనుమకొండ, జూన్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతు సంక్షేమమే ధ్యేయంగా ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే వ్యవసాయ రంగానికి రూ. 30వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 2వేల మెట్రిక్ టన్నుల గోదాం, డీసిసి బ్యాంక్ ధర్మసాగర్ బ్రాంచ్ నూతన భవనం, కామన్ సర్వీస్ సెంటర్, గోదాం ప్రారంబోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు గారితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు శ్రేయస్సు కోసం పాటుపడుతున్న విషయాన్నీ రైతులు గుర్తించాలని కోరారు. ఒక్క ఏడాదిలోనే 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల పంట రుణాలను మాఫీ చేశామని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ ఒక్క పేద కుటుంబం ఆకలితో ఉండకూడదు అని రేషన్ షాప్ ల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని అన్నారు. సన్నాలు పండించే రైతులను ప్రోత్సహించాలని 500బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా ద్వారా ఇప్పటి వరకు 40లక్షల మంది రైతులకు 4వేల కోట్లు బ్యాంక్ ఖాతాలలో జమ అయ్యాయని రానున్న వారం రోజులలో 90లక్షల మంది రైతులకు 9వేల కోట్లు అందనున్నాయని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ మొతంగా 30వేల కోట్లు కేటాయించిందని వివరించారు. రైతులకు అండగా ఉంటూ రైతు సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది అనడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రజలకు అవినీతి రహితమైన పాలన అందించడం, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు సహకరించాలని కోరారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో డీసిసి బ్యాంక్ సేవలను, పీఏసీఎస్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుంది అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా తదితర పథకాలతోయూ రైతన్నలను ఆదుకుంటుంద న్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతులు రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడులు సాధించారని గుర్తు చేశారు. అంతేకాకుండా బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ రుణాలన్ని సెంట్రల్ బ్యాంక్ ద్వారా సహకార సంఘాలకు అందజేయడం జరుగుతుందన్నారు. సెంట్రల్ బ్యాంక్ కల్పించే బ్యాంకు సౌకర్యాలను సద్వినియోగపరుచుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. రైతులు, మహిళలు డీసీసీ బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలని ఎంపీ సూచించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ డీసివో సంజీవ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుండ్రేడ్డి రాజేశ్వర్ రెడ్డి, వరంగల్ డీసిసిబి బ్యాంక్ సిఈవో వజీర్ సుల్తాన్, తహసీల్దార్ సదానందం, ఎంపీడివో అనిల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుమారస్వామి, ఏవో రాకేష్, పాలకవర్గ సభ్యులు, రైతులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రిలో స్వల్ప అపశ్రుతి: తల్లి, బిడ్డ క్షేమం!





**హుజురాబాద్,జూన్ 18 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఇటీవల జరిగిన ప్రసవంలో అనూహ్య సంఘటన చోటుచేసుకున్నప్పటికీ, వైద్యుల సకాల స్పందనతో తల్లి, బిడ్డ క్షేమంగా బయటపడ్డారు. ఈ ఘటనపై వైద్య నిర్లక్ష్యం ఆరోపణలు వెల్లువెత్తినప్పటికీ, ఆసుపత్రి వర్గాలు దీనిని సాధారణ వైద్య ప్రమాదంగా పేర్కొన్నాయి. **అసలేం జరిగింది?** జమ్మికుంట పట్టణానికి చెందిన 31 ఏళ్ల సౌమ్య అనే గర్భిణి తన భర్త సత్యనారాయణతో మంచిర్యాలలో నివసిస్తున్నారు. ప్రసవం కోసం జమ్మికుంటలోని తన తల్లి వద్దకు వచ్చి చికిత్స పొందుతున్నారు. ఆదివారం ఉదయం పురిటి నొప్పులు రావడంతో సౌమ్యను హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రిలో చేర్చారు. అన్ని వైద్య పరీక్షల అనంతరం, మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఆమెకు సి-సెక్షన్ (ఆపరేషన్) నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో సౌమ్య ఆడశిశువుకు జన్మనిచ్చింది. **కుట్లు వేసే సమయంలో అనుకోని సంఘటన** శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయి, తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. అయితే, ఆపరేషన్ చివరి దశలో, చర్మాన్ని కుడుతున్నప్పుడు చివరి రెండు కుట్లు వేస్తుండగా, ఊహించని సంఘటన జరిగింది. దారం నుండి సూది ఊడిపోయింది. వెంటనే అప్రమత్తమైన వైద్య సిబ్బంది, ఆసుపత్రిలోని ఆపరేషన్ గదిలో పరికరాలపై సూది కోసం వెతకగా ఎక్కడా దొరకలేదు. దీంతో, పేషెంట్ శరీరంలో ఉందేమోనని అనుమానించి ఎక్స్-రే తీశారు. ఎక్స్-రేలో సూది చర్మం కింద ఉన్నట్లు గుర్తించి, దానిని విజయవంతంగా తొలగించారు. అనంతరం మిగిలిన రెండు కుట్లు వేసి శస్త్రచికిత్సను పూర్తి చేశారు. **ఆసుపత్రి వర్గాల వివరణ** ఈ సంఘటన గురించి మీడియాలో చర్చనీయాంశం కావడంతో, హాస్పిటల్ సూపరింటెండెంట్ నల్లా నారాయణ రెడ్డి వివరణ ఇచ్చారు. "ఇది కావాలని చేసింది కాదు. ఒక్కోసారి సూదులు విరిగిపోవడం లేదా దారం ఊడిపోవడం వంటివి సాధారణంగా జరిగేవే. ఈ విషయంలో, సూదికి ఉన్న దారం ఊడిపోవడంతో అది కనిపించకుండా పోయింది. వెంటనే దాన్ని గుర్తించి, ఎక్స్-రే సహాయంతో తీసేసి, చికిత్స పూర్తి చేశాం. తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు, ఎలాంటి ఇబ్బంది లేదు" అని ఆసుపత్రి సూపరింటెండెంట్ నల్లా నారాయణరెడ్డి వెల్లడించారు. ప్రస్తుతం తల్లి సౌమ్య, ఆమె నవజాత శిశువు హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రిలోనే క్షేమంగా ఉన్నారని వైద్యులు ధృవీకరించారు. ఈ సంఘటన రెండు రోజుల క్రితం జరగ్గా, ఈ బుధవారం వెలుగులోకి రావడంతో మీడియా ఆసుపత్రిని సందర్శించి పేషెంట్‌ను, సూపరింటెండెంట్‌ను వివరణ అడిగింది. డెలివరీ అయిన మహిళ తాను క్షేమంగా ఉన్నానని, ఎవరికీ ఏమి కాలేదని సూపరింటెండెంట్ నల్లా నారాయణరెడ్డి స్పష్టం చేశారు.

# హుజురాబాద్‌లో క్రీడా పాఠశాల ప్రవేశాలకు పోటీలు

## - రాష్ట్ర కీర్తిని పెంచాలని ఎంఈఓ శ్రీనివాస్ పిలుపు



**హుజురాబాద్,జోన్18(పీసీడబ్ల్యూ న్యూస్):** క్రీడా పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థినీ విద్యార్థులు క్రీడా పాఠశాలల్లో ప్రవేశం పొంది రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని హుజురాబాద్ మండల విద్యాధికారి (ఎంఈఓ) భూపతి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడా పాఠశాల ప్రవేశాల కోసం నిర్వహించిన పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో మూడు క్రీడా పాఠశాలలు ఉన్నాయని, వాటిలో ప్రవేశం పొందడం ద్వారా ఉత్తమ క్రీడాకారులుగా ఎదిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి మండలంలో ఎంపికైన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపి, అక్కడ ఎంపికైన వారికి రాష్ట్ర స్థాయిలో తుది ఎంపికలు నిర్వహించి క్రీడా పాఠశాలల్లో ప్రవేశం కల్పిస్తారని వివరించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ కార్యదర్శి పీడీ చిరుత శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. క్రీడా పాఠశాలల్లో చేరడం ద్వారా విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవడమే కాకుండా, రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురాగలరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.




# కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో పీహెచ్‌డీ సాధించిన అన్నెమల్ల రమేష్...

**రామడుగు,జోన్18(పీసీడబ్ల్యూ న్యూస్):** రుద్రారం గ్రామం (రామడుగు మండలం)కి చెందిన అన్నెమల్ల రమేష్‌కు తెలంగాణా విశ్వవిద్యాలయం మరియు ఆర్థిక, సామాజిక అధ్యయన కేంద్రం (హైదరాబాదు) నుంచి కామర్స్ మరియు బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డాక్టరేట్ ప్రదానం అయ్యింది. ఆయన పీహెచ్‌డీ పరిశోధన అంశం "భారతదేశంలో ఆర్థిక సమగ్రత మరియు ఆర్థిక వృద్ధి: తెలంగాణ జిల్లాలతో చేసిన అధ్యయనం". అన్నెమల్ల రమేష్ ఒస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎం.కాం పూర్తి చేశారు. ప్రస్తుతం ఆయన ఒస్మానియా విశ్వవిద్యాలయంలో పార్ట్-టైమ్ అధ్యాపకునిగా పనిచేస్తున్నారు. ఆయన తన డాక్టరేట్ పరిశోధనను జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించారు. డాక్టరేట్ పొందినందుకు ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

# శాలపల్లి-ఇందిరానగర్‌లో బీరన్న కామరాతి కళ్యాణ మహోత్సవం: ప్రణవ్ హాజరు





**హుజురాబాద్,జోన్18(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్‌లోని శాలపల్లి-ఇందిరానగర్ గ్రామంలో జరుగుతున్న బీరన్న కామరాతి కళ్యాణ మహోత్సవానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ ఆధ్యాత్మిక వాతావరణంలో బీరన్న నామస్మరణతో గ్రామం మారుమోగిపోయింది. ఈ శుభకార్యంలో పాల్గొన్న వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, ప్రజలందరూ పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు రూ. 175 కోట్లు విడుదల చేయాలి: ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**హుజురాబాద్,జోన్18(పీసీడబ్ల్యూ న్యూస్):** బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రెండేళ్లుగా చెల్లించాల్సిన రూ. 175 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ బకాయిల కారణంగా పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 9 వేల మంది ఎస్సీ, 6 వేల మంది ఎస్టీ విద్యార్థులు ఈ స్కీం ద్వారా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారని వెంకటేష్ తెలిపారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల తల్లిదండ్రులపై ఫీజుల కోసం ఒత్తిడి చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి బకాయిలను విడుదల చేయాలని వెంకటేష్ డిమాండ్ చేశారు.



# రేకుర్తిలో జరుగుతున్న భూకబ్జాలకు ఎమ్మెల్యే గంగుల నైతిక బాధ్యత వహించాలి..

- ఎమ్మెల్యే గంగుల అనుచరుడు నందేల్లి మహిపాల్, అతడి గ్యాంగ్ పై షీట్లు తెరవాలి
- భూకబ్జాకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి..పీడీ యాక్ట్ పెట్టాలి
- భూకబ్జాలకు పాల్పడిన బిఆర్ఎస్ నేతలపై ప్రజలు తిరుగుబాటు చేయాలి
- రేకుర్తి రెవెన్యూలో మొత్తం సర్వే నెంబర్లు 230ఉండగా.. 231, 232,233 దొంగ సర్వే నంబర్లను సృష్టించిన భూమాఫియా
- సీపీకి తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అఖిల్ పాషా విజ్ఞప్తి...






**కరీంనగర్ టౌన్, జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో కరీంనగర్ పట్టణంలో, శివారు ప్రాంతమైన సీతారాంపూర్, రేకుర్తిలో జరిగిన భూ కబ్జాలకు అప్పుడు మంత్రిగా ఉన్న ప్రస్తుత కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని తీన్మార్ మల్లన్న టీం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అఖిల్ పాషా డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్ శివారు 18వ డివిజన్ రేకుర్తి కాళోజీ నగర్ ప్రాంతంలో కబ్జాకు గురైన సర్వేనెంబర్ 227లోని భూమిని, తన టీం, స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అఖిల్ పాషా మీడియాతో మాట్లాడారు గంగుల కమలాకర్ మంత్రిగా ఉన్న హయాంలో శివారు ప్రాంతమైన రేకుర్తి అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా ఇక్కడి భూములకు విలువ పెరిగిపోవడంతో ఈ భూములపై కన్నేసిన మంత్రి ప్రధాన అనుచరుడు నందేల్లి మహిపాల్ తో పాటు అతడి గ్యాంగ్ కలిసి ఏకంగా రేకుర్తి రెవెన్యూ పరిధిలో 1955 ఖస్రా పహాని నుండి నేటి వరకు కూడా మొత్తం 230 సర్వే నెంబర్లు మాత్రమే ఉండగా ఈ భూకబ్జా కోర్లు అప్పటి మంత్రి అండదండలతో రెచ్చిపోయి ఏకంగా రెవెన్యూ శాఖ తప్పుడు తోవ పట్టిస్తు 231, 232, 233 సర్వే నెంబర్లను సృష్టించి అందులో దొంగ దస్తావేజులు తయారు చేయించి, 227వ సర్వే నెంబర్ లో షేఖాన్ కుటుంబ సభ్యులకు చెందిన విలువైన భూములను అడ్డదారిలో కబ్జా చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ అంశంపై భూమి యజమాని షేక్ అబూబకర్ ఖాలీద్ రెవెన్యూ అధికారులను సంప్రదించి, సదరు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నందేలి మహిపాల్ దస్తావేజు నకిలీదని గుర్తించి కొత్తపల్లి పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయగా దస్తావేజులను పరిశీలించి నందేల్లి మహిపాల్ బండి పల్లి సురేందర్, బండారి మారుతితో పాటు మరో ముగ్గురిపై 269/2025 ద్వారా కేసు నమోదు చేశారని చెప్పారు. టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలు, భూ కబ్జాలు ఒక్కొక్కటిగా బయటికి వచ్చి నందలి మహిపాల్ పై ఎన్నో కబ్జాల కేసులు ఇప్పటికే నమోదయ్యాయని, కబ్జాలు చేస్తే ప్రభుత్వం వీరిపై షీట్లు ఎందుకు తెరవడం లేదని ప్రశ్నించారు. భూ కబ్జాలకు పాల్పడిన వీరందరిపై తక్షణమే పీడియాక్ట్ నమోదు చేయాలని జిల్లా పోలీసు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. మహిపాల్ పై ఎన్నో కేసులు నమోదై సిపి అభిషేక్ మహంతి ఉన్నప్పుడు జైలుకు కూడా వెళ్లి రావడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో నుంచి పోయినప్పటికీ ఇంకా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ కార్పొరేటర్లు, కిందిస్థాయి నాయకులు మాత్రం ఇంకా తామే అధికారంలో ఉన్నట్లు భ్రమలో ఉంటూ, భూకబ్జాలకు పాల్పడుతుండటం వారిపై నేటికి ఇంకా కేసులు నమోదవుతున్నా, వారి జీవన విధానంలో మార్పు రాకపోవడం సిగ్గుచేట అన్నారు. భూ కబ్జాలకు పాల్పడుతున్న ఎంతటి వ్యక్తులైన వదలకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్న పోలీసుల పాత్ర అభినందనీయమన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో పోలీసులను సైతం మజ్జిగ చేసుకుని అధికార దర్పాన్ని ప్రదర్శిస్తూ భూకబ్జాలకు యథేచ్ఛగా పాల్పడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అడ్డు అదుపు లేకుండా పోయిందని విమర్శించారు. ఎండాకాలం పోయాక వానాకాలం వస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తెలియదేమోనని ఎద్దేవా చేశారు. పేదలపై జులుం చేసే వారిపై, భూకబ్జాలకు పాల్పడే బీఆర్ఎస్ పార్టీ నాయకులపై ప్రజలు తిరగబడి జవాబు చెప్పాలని పిలుపునిచ్చారు.

# మినిమూత్తుట్లో గోల్డ్ పెట్టద్దు బాబోయ్..

- ప్రజలరా.. జరా జాగ్రత్త.... ● గోల్డ్ లోన్ డబ్బులు కట్టినాక గోల్డ్ ఇవ్వని మిని మూత్తుట్ మేనేజర్ ● స్టాఫ్ చెప్పిన ఎవరు చెప్పిన వినను .. ఎవరైతే నాకేంటి.... ● ముత్తూట్ మినీ మేనజర్ నిర్లక్ష్యం ● ఆ మేనేజర్‌ని వెంటనే తొలగించాలి.. ప్రజల ఆవేదన ● ఇలాంటి సంస్థలను లైసెన్స్ రద్దు చేయాలని ప్రజలు కోరారు ● ఆర్బిఐ అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలి




**నర్సంపేట,జూన్ 18, (పీసీడబ్ల్యూ న్యూస్):** మూత్తు ట్ మిని మేనేజర్ నిర్లక్ష్యం వివరాలోకి వెళితే నర్సంపేట పట్టణలోని నెక్కొండ రోడ్డు గల మూత్తుట్ మిని గోల్డ్ లోన్లో ప్రజలను ఇబ్బందులు పెడుతున్న మూత్తుట్ మిని మేనేజర్, అవసారనికి ప్రజలు గోల్డ్ పెట్టి డబ్బులు తీసుకుంటారూ, ప్రజలు డబ్బులు వచ్చాక డబ్బులు కట్టి గోల్డ్ తీసుకుందాం అంటే గోల్డ్ ఇవ్వరూ, ప్రజల బంగారం ప్రజలకు ఇవ్వడానికి సమస్య ఏంటి, అసలు ప్రజల బంగారం వారి దగ్గర ఉన్నదా లేదా బంగారం అమ్ముకున్నారా, అమ్ముకుంటే ఎవరికి అమ్ముకున్నారు. రహస్యంగా వరంగల్ అమ్మ రా. తెలియయడం లేదని ప్రజలు అంటున్నారు. ఆ మేనేజర్ పై కఠిన చర్యలు తీసుకోని సామాన్య ప్రజలు కాపాడాలని పలువురు కోరారు. ఏమి తెలియని నిరుపేద ప్రజలని నానా కష్టాలు పెడుతు న్న వారిపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు స్పందించి ఆ మేనేజర్ పై ఆ సంస్థ పై చర్యలు తీసుకోవాలి కోరారు

# బూత్ స్థాయి మహిళా మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే



టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

**తొర్రూరు ప్రతినిధి,జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు బ్లాక్ మహిళ అధ్యక్షురాలు పింగళి ఉష ఆధ్వర్యంలో తొర్రురు పట్టణంలో మహబూబాబాద్ జిల్లా స్థాయిలో నిర్వహించిన బూత్ స్థాయి మహిళా మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి , జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నునవత్ రాధ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళా కార్యకర్తలు పాల్గొన్న ఈ సమావేశంలో నాయకురాళ్లు రాజకీయ చైతన్యం, పార్టీలో మహిళల పాత్ర, బూత్ స్థాయి లో చురుకైన కార్యకలాపాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ ఈ రోజు మహిళలు బూత్ స్థాయిలో పాలిటిక్స్‌లో భాగమవుతున్న తీరును చూసి గర్వపడుతున్నాము అని అన్నారు. మనం ఒకటిగా ఉంటేనే పార్టీ బలపడుతుంది. గ్రామస్థాయిలో ఉన్న ప్రతి మహిళా కార్యకర్త ఓ మార్పు సాధించగల శక్తి. మహిళలు ఆత్మవిశ్వాసంతో పనిచేస్తే ఎన్నికల ఫలితాలు మన చేతుల్లోనే ఉంటాయి. కాంగ్రెస్ పార్టీ మహిళల సాధికారతకు పునాది వేసిన పార్టీ. ఆ దిశగా మనందరం చైతన్యవంతంగా ముందుకు సాగాలి అని అన్నారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉంది. బూత్ స్థాయి మహిళా కార్యకర్తలు పార్టీకి బలమైన పునాది. వారి శ్రమ, నిబద్ధత చూసి గర్వంగా ఉంది. మహిళా నాయకురాలిగా యశస్విని రెడ్డి చూపుతున్న నాయకత్వం యువతరానికి ఆదర్శంగా నిలుస్తోంది. చిన్న వయసులోనే ఆమె ప్రజల సమస్యల పట్ల చూపిస్తున్న జాగ్రత్త, నిబద్ధత నాకు ఎంతో స్ఫూర్తిదాయకం. ఈ సమావేశం మహిళా శక్తిని ఒక్కచోట చేర్చిన గొప్ప వేదిక. మనందరం సంఘటితంగా ముందుకు సాగితే, పాలకుర్తి మాత్రమే కాకుండా రాష్ట్రం అంతా మార్పు దిశగా కదలుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల మహిళా అధ్యక్షులు, నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. చర్చలు, సలహాలు, సూచనలతో ఈ సమావేశం ఉత్సాహభరితంగా సాగింది.






## కూచిపూడిలో రాణించిన నిర్వి రెడ్డికి బీజేపీ జిల్లా అధ్యక్షుడి అభినందన

**హుజురాబాద్,జోన్18(పీసీడబ్ల్యూ న్యూస్):** తూర్పుగోదావరి జిల్లాలో జరిగిన కూచిపూడి నృత్య పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన హుజూరాబాద్ ఐదవ తరగతి విద్యార్థిని నిర్వి రెడ్డిని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి బుధవారం అభినందించి సన్మానించారు. రాజమండ్రిలోని శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్రం నిర్వహించిన పోటీల్లో నిర్వి రెడ్డి విజేతగా నిలిచింది. ఆమెకు సర్టిఫికెట్, మెమొంటో అందజేశారు. నిర్వి రెడ్డి తన తల్లిదండ్రులతో కలిసి కృష్ణారెడ్డిని కలిసినప్పుడు, ప్రాచీన కూచిపూడి కళలో నిర్వి రెడ్డి రాణించడం గర్వంగా ఉందని కృష్ణారెడ్డి ప్రశంసించారు. భవిష్యత్తులో జాతీయస్థాయి పోటీల్లోనూ పాల్గొని మరింత గుర్తింపు తెచ్చుకోవాలని ఆమెకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు చిదురాల రాణి శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు రావుల వేణు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో అదనపు జిల్లా కోర్టు ఏర్పాటుకు హైకోర్టు న్యాయమూర్తికి వినతి



**హుజురాబాద్,జోన్18(పీసీడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్‌లో అదనపు జిల్లా కోర్టును ఏర్పాటు చేయాలని, అలాగే ఖాళీగా ఉన్న జూనియర్ సివిల్ జడ్జి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరుతూ హుజురాబాద్ న్యాయవాదుల సంఘం ప్రతినిధులు కరీంనగర్ జిల్లా పోర్ట్‌ఫోలియో జడ్జి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు యతిపతి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జనరల్ సెక్రెటరీ ఎర్రోళ్ల రమేష్, ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్, ప్రధాన సలహాదారుడు అందే వెంకటేశ్వరరావు, హైకోర్టు న్యాయవాది కట్టంగూరి బుచ్చిరెడ్డి జస్టిస్ లక్ష్మణ్‌ను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. హుజురాబాద్ కోర్టును సందర్శించాలని ఆయనను ఆహ్వానించారు. వారి వినతులను సానుకూలంగా ఆలకించిన జస్టిస్ లక్ష్మణ్, జిల్లా కోర్టు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను చీఫ్ జస్టిస్‌కు పంపిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఖాళీగా ఉన్న జూనియర్ సివిల్ జడ్జి పోస్టులను వెంటనే భర్తీ చేస్తామని, త్వరలోనే హుజురాబాద్ కోర్టును సందర్శిస్తానని తెలిపారు.

## హనుమకొండ జిల్లా కలెక్టర్‌ను కలిసిన వరికెల కిషన్ రావు



**పరకాల, జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరీష్ ని, బుధవారం తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు, ఎలకతుర్తి మండల ప్రధాన కార్యదర్శి మాధవరావు లు మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## హద్దు మీరితే చర్యలు తప్పవు: సీఐ హెచ్చరిక

**గోదావరిఖని:జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి లెనిన్ నగర్ లో ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కమ్యూనిటీ అవగాహన కల్పించారు. ఏర్పాటుచేసి గంజాయి మత్తు పదార్థాల అలవాట్లు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌ల అప్రమత్తత, వాహనాల ధ్రువీకరణ పత్రాలు, త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలపై ప్రజలకు వివరించారు.

# తెలంగాణలో మరో ఊటీ చూసి ఆనందించండి

- తిలకించేందుకు రెండు నేత్రాలు చాలవు
- ఆ దృశ్యాలు మీ హృదయాలకు అతుక్కుపోయేలా ఉన్నాయి
- ఇంకెందుకు ఆలస్యం బయలుదేరడానికి సిద్ధంగా ఉండండి






**తొర్రూరు ప్రతినిధి, జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** అక్కడ చూడండి ఎంత అందమైన దృశ్యాలు మీకు కనిపిస్తున్నాయి. మనం ఎప్పుడు ఇంట్లో కూర్చోవటం కాదు. అందమైన ప్రదేశాలు తిరిగితేనే మనసుకు ఎంతో అహల్లాదకరమైన దృశ్యాలు కనిపిస్తూ మన మనసును నిమ్మలం చేస్తాయి. మీరు కుటుంబ సభ్యులతో ఈ ప్రాంతానికి వెళితే మన సమస్యలన్నీ మరిచిపోయి ఎంతో ఆనందంగా మనసుకు ఉల్లాసబరితంగా ఎన్నిసార్లు చూసినా తనివి తీరని విధంగా ఈ దృశ్యాలన్నీ తెలంగాణ ప్రాంతంలోని మనకు కనిపిస్తున్నాయి. మనం ఊటీ దాకా వెళ్లాల్సిన అవసరం లేదు. అలాంటి దృశ్యాలే మారేడుమిల్లి, పుష్ప 2 షూటింగ్ ప్రాంతం. బయలుదేరేందుకు ముహూర్త తేదీ జూన్ 27, శుక్రవారం తొర్రూరు నుండి తీర్థయాత్రల కొరకు ప్రత్యేక బస్సు బయలుదేరుతుంది. ఒకసారి వివరాలలోనికి వెళితే తొర్రూరు బస్టాండ్ నుండి కిన్నెరసాని డ్యాం మరియు భద్రాచలం అక్కడి నుండి మారేడుమిల్లి ప్రత్యేక బస్సు టీ జి ఎస్ ఆర్ టి సి వారిద్వారా నడపబడుతుంది. ఈ ప్రయాణానికి డైరెక్టర్ గా తొర్రూర్ ఆర్టీసీ డిఎం పద్మావతి. బయలుదేరేందుకు ముహూర్త సమయం ఉదయం 8 గంటలకు బయలుదేరి కిన్నెరసాని డ్యాం వరకు వెళుతుంది. అక్కడి అందాలను తిలకించిన నేరుగా భద్రాచలం దేవస్థానం చేరుకుంటు ంది. శ్రీ సీతారాముల వారిని దర్శించుకున్న అనంతరం సాయంత్రం 4 గంటలకి బస్సు అక్కడ నుండి బయలుదేరి మారేడుమిల్లి చేరుకుంటుంది. అక్కడే రాత్రి బస ఏర్పాటు. పూర్తిగా తెల్లారక ముందే లేచి అక్కడ కనిపిస్తున్న ప్రకృతి అందాలను తిలకించి ఇంత మంచి ప్రదేశానికి వచ్చామా అనే విధంగా ఆ ప్రాంతాన్ని తిలకించడం జరుగుతుంది. మరో విషయం ఏమిటంటే పుష్ప 2 సినిమా షూటింగ్ ఆ దృశ్యాలను చూసిన అనంతరం 28వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు అక్కడి నుండి బస్సు బయలుదేరి రాత్రి 8 గంటలకు తొర్రూర్ బస్టాండ్ చేరుకుంటుంది. ఈ ప్రయాణానికి గాను బస్సు చార్జీలు పెద్దలకు 1200 /- రూపాయలు, పిల్లలకు 700/- రూపాయలు, గా ఆర్టీసీ వారు నిర్ణయించారు. పూర్తి వివరాల కొరకు 9959226 053, మరో నెంబరు 8074474984 ఫోన్ నెంబర్లను సంప్రదించండి.

# ప్రభుత్వ సన్న బియ్యం భోజన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే





**తొర్రూర్ ప్రతినిధి, జూన్ 18(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో, ప్రభుత్వంతో ప్రజలకు అందిస్తున్న సన్న బియ్యం పథకానికి సాక్షిగా చూపించేలా ఒక వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు తన ఇంట్లో ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తోపాటు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్ రెడ్డి , మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నునవత్ రాధ పాల్గొన్నారు.సన్న బియ్యం ద్వారా లబ్ధిపొందుతున్న మహిళలతో కలిసి భోజనం చేయడం ద్వారా ఈ పథకం నిజంగా సామాన్యుల జీవనాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో నేతలు స్వయంగా తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు తమ అభిప్రాయాలను, ఈ పథకం వల్ల పొందుతున్న లాభాలను నేతల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రసంగిస్తూ ప్రజల ఆహార భద్రతను కాపాడటానికి సన్న బియ్యం పథకం ఎంత ముఖ్యమో, ఈ భోజనంలో పాల్గొన్న తర్వాత మరింత స్పష్టంగా అర్థమైంది. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఎలా అమలవుతున్నాయో ప్రత్యక్షంగా చూసే అవకాశం ఇది. మహిళల అభ్యున్నతికి, కుటుంబాల ఆరోగ్యానికి ఈ పథకం గొప్ప తోడ్పాటు అని ప్రజా ప్రభుత్వం లో పెదలందరికి న్యాయం జరుగుతుంది అని తెలిపారు.టీపీసీసీ ఉపాధ్యక్షురాలుఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూఈ కార్యక్రమం నాకు ఆవేదనతో పాటు గర్వాన్ని కూడా కలిగించిందని పేద ప్రజల జీవితాల్లో ఈ రేషన్ పథకం ఎంత ప్రభావం చూపిస్తుందో నేడు ప్రత్యక్షంగా చూడడం జరిగిందని అన్నారు.. మన పాలన లోపం లేకుండా ప్రజల అవసరాలను నిజంగా తీరుస్తున్నామని నమ్మకంగా చెప్పగలగడం గొప్ప విషయం. మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల సమస్యల్ని నేరుగా స్వీకరిస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థంగా ప్రజల్లోకి తీసుకెళ్లుతున్నారు. ఈ కార్యక్రమం ఆ దిశగా ఒక ఉదాహరణ అని అన్నారు.ఈ కార్యక్రమం అనంతరం మహిళా నాయకులతో కలిసి చర్చలు నిర్వహించడమూ జరిగింది. మహిళలు తమ జీవనశైలిలో జరిగిన మార్పులను పంచుకుంటూ నేతల పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# మోడీ ఫాసిస్టు విధానాలపై కార్మిక వర్గం పోరాడాలి...

- టియుసిఐ రాష్ట్ర మహాసభల విజయవంతానికై కృషి చేయాలి
- టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆడెపు శంకర్ పిలుపు




**రామగుండం,జూన్18(పీసీడబ్ల్యూ న్యూస్):** తేదీ 18:06:2025 నాడు అంతర్గాం మండలం కేంద్రంలో టి యు సి ఐ రాష్ట్ర మహాసభల వాల్పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈనెల 21 22 తేదీలలో నిజాంబాద్ లో జరిగే వారి బహిరంగ సభ ర్యాలీ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతున్నాంఈ సందర్భంగా టియుసిఐ, పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షుడు ఆడెపు శంకర్ హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను వేగంగా అమలు జరుగుతున్న ఈ స్థితిలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై కార్గో వర్గం పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది. కార్మిక వర్గం మరింత ఐక్యంగా పోరాడవలసి ఉన్నదితెలంగాణా రాష్ట్రంలో మన సంస్థ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అనేక ఉద్యమాలను నిర్మించింది. గత అనేక దశాబ్దాలుగా ఐ ఎఫ్ టి యు, పేరుతో పని చేశాము. పై సంస్థలో వచ్చిన అంతర్గత సమస్యల మూలంగా దాని నుంచి విడిపడ్డాము.14 రాష్ట్రాల్లో సంఘటిత, అసంఘటిత రంగాల్లో ఎ పనిచేస్తున్న టి యు సి ఐ లో 2024 అక్టోబర్ 20 తారీకున హైదరాబాదులో విలీన సభ నిర్వహించి విలీనమయ్యాము. తెలంగాణాలో మా సంస్థ పనిచేస్తున్న రంగాలు సింగరేణి, బీడీ, భవనం, జిపి, కేజీబీవీ, మున్సిపల్, హమాలి, రైస్ మిల్, ఆటో అండ్ మోటార్, గోదాం, మార్కెట్, మధ్యాహ్న భోజన పథకం, షాప్స్, హెరీటల్స్, ఫ్యాక్టరీలలో, పెయింటింగ్, మిషన్ భగీరథ, ఆశ, అంగన్వాడీ తదితర వర్కర్స్లో సంఘ నిర్మాణాలు కలిగి వున్నాయి. వారి హక్కుల కొరకు పోరాటాలు నిర్వహిస్తున్నాము. రెగ్యులర్గా కార్మికులకు వేతన ఒప్పందాలు చేస్తున్నాం. గత దశాబ్ద కాలం ఉద్యమాన్ని సమీక్షించు కొనీ, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవడం కోసం టీయుసీఐ మొదటి మహాసభను నిజామాబాద్లో నిర్వహిస్తున్నాము. కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో టి యు సి ఐ, జిల్లా ఉపాధ్యక్షులు ఆడెపు శంకర్, పెండ్యాల రమేష్ కట్ట తేజేశ్వర్ రాజు అంజన్న జానీ మల్లేశ్ రాజేష్ వెంకటేష్ సంతు లు పాల్గొన్నారు.

# హామీలను అమలు చేయని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

- బూత్ స్థాయి సమావేశలో బి.ఎస్ పి.జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు

**గద్వాల,జూన్18(పీసీడబ్ల్యూ న్యూస్):** గద్వాల నియోజకవర్గ జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోని శనగపల్లి గ్రామంలో బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ బూత్ స్థాయి సమావేశంను ఏర్పాటు చేశారు.మండల భాధ్యుడు చిన్న వెంకట్ రాముడు ఏర్పాటు చేసిన సమావేశంకు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ముఖ్య అతిధిగా హాజరు అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పూలే,అంబేద్కర్ మహనీయుల ఆశయాలను కేవలం బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు.మహనీయులు కలలు గన్న ఆశలు,ఆశయాలను భారత రాజ్యాంగ పితమహుడు డాక్టర్.బీఆర్ అంబేద్కర్,ఇచ్చిన ఓటు ద్వారా సాధించ వచ్చు అని అన్నారు.గ్రామ స్థాయి ప్రజలకు పూలే దంపతుల నుండి బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్సీ రామ్ వరకు,చరిత్రను బోదించాలని సూచించారు.కాన్సీ రామ్ తన రాజకీయ చరిష్మాతో ఒక సామాన్య మహిళా బెహెన్ మాయావతిని,4 పర్యాయలు ఉత్తర్ ప్రదేశ్ కు ముఖ్యమంత్రిని చేశారాని,ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు గుర్తు చేశారు.బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కొరకు బహుజన్ సమాజ్ పార్టీ కట్టుబడి ఉందన్నారు.నిరంతరం పిడిత వర్గాల కొరకు పోరాటం చేసే ఏకైక రాజకీయ పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ అని అన్నారు.మహనీయుల సిద్ధాంతం మరియు చరిత్రను ప్రజలకు చేరువ చేసి ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా పార్టీని బలోపేతం చేయడమే కాకుండా అధికారంను,కైవసం చేసుకోవచ్చని అన్నారు.ప్రస్తుత పాలకులు మోసపూరిత వాగ్ధనాలతో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ వర్గాల ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శలు చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక పబ్బం గడుపుతున్నాయని అన్నారు.నేటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రామాంజనేయులు గౌడ్,బోయ ఈశ్వర్,ఆంజనేయులు,నవీన్ కుమార్ ఇటిక్యాల శివన్న,తదితరులు పాల్గొనడం జరిగింది.





# బయ్యారంలో నేడు బిజెపి రాష్ట్ర నాయకుల పర్యటన...

**బయ్యారం, జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ బిజెపి నాయకత్వం 11 ఏళ్ల బిజెపి పాలన ప్రజానాడి ప్రజాభివృద్ధి పై దృష్టి సారించి రాష్ట్ర నాయకత్వ పిలుపుమేరకు రాష్ట్ర కమిటీ సభ్యులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త బయ్యారం మండల భారతీయ జనతా పార్టీ సర్వసభ్య సమావేశానికి హాజరుకారులున్నట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా బయ్యారం మీడియం ఇరిగేషన్ పై జరుగుతున్న తాత్సారని మరియు 11 ఏళ్ల మోదీ పాలనపై, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై, నూతన చేరికలకు శ్రీకరం చుట్టానున్నారు. ఉదయం 9:30 నిమిషాలకు మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కోదండ రామచంద్రస్వామి దేవస్థానం ఫంక్షన్ హాల్ నందు సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్య నాయకులు జిల్లా ముఖ్య నేతలు, రాష్ట్ర, జిల్లా మోర్చాల నేతలు, నియోజకవర్గ ఇన్చార్జ్, మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి పార్టీ శ్రేణులు సానుభూతిపరులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# పరిశుభ్రత పచ్చదనం గాంధీజీ నేర్పిన మార్గం

**- కాంగ్రెస్ యూత్ నాయకులు మహమ్మద్ షాకీర్**



**రాయికల్ జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రాహం వెనక హైమాక్స్ లైట్ ప్రగణం మధ్యలో రాగి మొక్క పెరగడంతో మిగతా పని రాని గడ్డి పెరిగి మహాత్ముని చుట్టూ అపరిశుభ్రంగా ఉండడంతో స్పందించిన యువజన నాయకులు మహమ్మద్ షాకీర్ తన మిత్ర బృదంతో కలసి గాంధీ విగ్రహం చుట్టూ పిచ్చి చెట్లు తొలగించి పరిశుభ్రంగా ఉంచేందుకు సిమెంట్ ఇసుక కంకర కలపి స్లాబ్ వేసి అక్కడ పెరిగిన అత్యంత ఔషధ గుణాలు కలిగిన రాగి మొక్కను భాద్యత తో మాదిగ కుంట పరిసర లలో నాటారు ఇట్టి సందర్భంగా మహాత్మ గాంధీజీ చెప్పిన సూత్రాలను పాటించి విగ్రహ పరిసరాలను శుభ్రం చేశామని అన్నారు ఈ కార్యక్రమమంలో ఆయనతో పాటు ఇర్ఫాన్ రాకేష్ నాయక్ తదిరులు పాల్గోన్నారు

# లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్‌కు సన్మానం

**రాయికల్ జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** రాయికల్ పట్టణంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సామాజిక హెల్త్ సెంటర్ ల్యాప్ టెక్నీషియన్ సంతోష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ పట్టణంతో పాటు చుట్టుపక్కల 24 గ్రామాల్లో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్ ఇప్పటివరకు సుమారుగా 8000లకు పైగా డయాబెటిక్ పరీక్షలుచేసారని చెప్పారు. ల్యాబ్ టెక్నీషియన్ సంతోష్ ను పలువురు అభినందించారు

## మెట్‌పల్లి మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

**కోరుట్ల జూన్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** వర్షాకాలం ప్రారంభమవుతున్న దృ ష్ట్యా పలు సమస్యలను ఎమ్మెల్యే గారు మున్సిపల్ అధికారుల దృష్టి కి తీసుకురావడం జరిగింది వాటిని వెంటనే పూర్తి చేయాలని అధికారు లను కోరారు.వెంపేట రోడ్ బ్రీడ్జి కిం ద వర్షం కురిస్తే నీళ్లు ఆగడం వలన రాకపోకలకు తీవ్ర ఇబ్బది అవు తుందని దానికి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.కొన్ని వా ర్డులలో డ్రైనేజీ సమస్యలు ఉండ టం వలన నీరు నిలువగా ఉంటుం దని వెంటనే వాటిని తియించాలని తెలిపారు.ఈ సమావేశంలో మున్సి పల్ కమిషనర్ మోహన్,డి, ఈ నాగేశ్వరరావు రావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్త ఫార్ములాని ఫాలో అవుతున్న ఉస్తాద్ రామ్!



ఇస్మార్ట్ శంకర్ బ్లాక్ బస్టర్ తరువాత రామ్ ఆ స్థాయి సక్సెస్‌ని సొతం చేసుకోలేకపోతున్నాడు. లింగుస్వామితో చేసిన 'ది వారియర్', బోయపాటి శ్రీనుతో చేసిన 'స్కంద', పూరిజగన్నాథ్‌తో చేసిన 'డబుల్ ఇస్మార్ట్' వరుసగా ఫ్లాప్ కావడంతో కొంత ఆలోచనలో పడిన రామ్ తన పంథా మార్చుకున్నాడు. ఇస్మార్ట్ శంకర్ మూవీ నుంచి యాక్షన్ బాటపట్టిన రామ్ అది వర్కవుట్ కాకపోవడం, వరుస ఫ్లాపులు ఎదురవుతుండటంతో ఫైనల్‌గా తన రూటు మార్చుకున్నాడు.

యాక్షన్ ఎంటర్ టైనర్‌లతో చేతుల కాల్చుకున్న రామ్ వెంటనే తేరుకుని తనదైన మార్కు రొమాంటిక్ లవ్ స్టోరీలనే చేయాలి, అందులోనూ సెన్సిబుల్ మూవీస్ మాత్రమే చేయాలని నిర్ణయించుకున్నాడట.

ఈ మార్పులో భాగంగానే ప్రస్తుతం 'ఆంధ్రా కింగ్ తాలూకా' మూవీని చేస్తున్నట్టుగా తెలిసింది. ఇందులో కన్నడ హీరో ఉపేంద్ర సూపర్ స్టార్‌గా కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే.

ఇటీవలే ఫస్ట్‌లుక్‌తో పాటు టీమ్ గ్లింప్స్‌ని కూడా రిలీజ్ చేసి సినిమాపై అంచనాల్ని పెంచేసింది. మాస్ ఎలిమెంట్స్‌తో సాగే ఎమోషనల్ లవ్ డ్రామాగా దీన్ని తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ సినిమా నుంచి రామ్ కొత్త ఫార్ములాని ఫాలో అవుతున్నట్టుగా తెలుస్తోంది. డబుల్ ఇస్మార్ట్ మూవీ వరకు రూ.25 నుంచి రూ.30 కోట్ల వరకు పారితోషికాన్ని డిమాండ్ చేసిన రామ్ 'ఆంధ్రా కింగ్ తాలూకా' కు మాత్రం ఆ స్థాయిలో డిమాండ్ చేయడం లేదట.ఈ సినిమాకు కొత్త పద్ధతిని పాటిస్తున్నాడట. ఈ సినిమాకు రూ.10 కోట్లు మాత్రమే పారితోషికం తీసుకుంటున్న రామ్ మిగతా మొత్తాన్ని సినిమా లాభాల్లో వాటాని తీసుకుంటున్నాడట. ఇదే ఒప్పందాన్ని నిర్మాతలు రామ్‌తో చేసుకున్నట్టుగా ఇన్ సైడ్ టాక్. ఈ మూవీని మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే సినిమాల నిర్మాణంలో కొత్త పంథాని పాటిస్తున్న మైత్రీ వారు రామ్‌తో ఈ సినిమా కోసం ప్రాఫిట్ అండ్ షేర్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారట. మహేష్ బాబు పి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో రామ్‌కు జోడీగా భాగ్యశ్రీ బోర్సే నటిస్తోంది.

# లేడీ క్వీన్‌తో సంయుక్త డేరింగ్ ఎంట్రీ!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన యాక్షన్ ఎమోషనల్‌డ్రామా భీమ్లానాయక్. త్రివిక్రమ్ దర్శకత్వ పర్యవేక్షణలో సాగర్ కె. చంద్ర డైరెక్ట్ చేసిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కోవిడ్ టైమ్‌లోనూ ఏ స్థాయిలో సందడి చేసిందో అందరికి తెలిసిందే. ఇదే మూవీతో తెలుగు తెరకు ఎంట్రీ ఇచ్చింది మలయాళ సోయగం సంయుక్తమీనన్. ఆ తరువాత కల్యాణ్ రామ్ బింబిసార, డెవిల్, ధనుష్ సార్, సాయి ధరమ్ తేజ్‌తో విరూపాక్ష చిత్రాల్లో నటించి వరుస విజయాలతో క్రేజీ హీరోయిన్‌గా పాపులారిటీని సొంతం చేసుకుంది.! ప్రస్తుతం నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీనుల కలయికలో రూపొందుతున్న అఖండ 2లో నటిస్తోంది. దీనిపై భారీ అంచనాలే ఉన్నాయి. నిఖిల్‌తో స్వయంభులోనూ నటిస్తున్న సంయుక్త తాజాగా క్రేజీ ఆఫర్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. వెర్సటైల్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న పూరి జగన్నాథ్ డైరెక్షన్‌లోనూ నటించే ఆఫర్‌ని దక్కించుకుంది. విజయ్ సేతుపతి హీరోగా పూరి ఓ భారీ యాక్షన్, ఎమోషనల్ డ్రామాని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో టాబుతో పాటు సంయుక్త మీనన్ కూడా కీలక పాత్రలో కనిపించబోతోంది. ఇవన్నీ పక్కన పెడితే సంయుక్త ఈ ఏడాది డేరింగ్ స్టెప్‌కు రెడీ అయిపోయింది. అదే బాలీవుడ్ ఎంట్రీ. బాలీవుడ్‌లో క్రేజీ కథానాయికగా పేరు తెచ్చుకున్న కాజోల్ తన సెకండ్ ఇన్నింగ్స్‌ని దూకుడుగా ప్రారంభించి వరుసగా లేడీ ఓరియెంటెడ్ సినిమా చేస్తోంది. ఇప్పటికే కాజోల్ నటించిన పవర్‌ఫుల్ లేడీ ఓరియెండెట్ ఫిల్మ్ మా రిలీజ్‌కు రెడీ అవుతోంది. జూన్ 27న ఈ మూవీని భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. దీనితో పాటు కాజోల్ మరో పవర్ ఫుల్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. అదే మహారాగ్ని : క్వీన్ ఆఫ్ క్వీన్స్. ఈ సినిమాతో తెలుగు యువకుడు చంద్రన్ తేజ్ ఉప్పలపాటి దర్శకుడిగా బాలీవుడ్ ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడు. ప్రభుదేవా, నసీరుద్దీన్ షా, జిస్సుసేన్ గుప్తా కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీ ద్వారా సంయుక్త మీనన్ బాలీవుడ్‌కు గ్రాండ్‌గా ఎంట్రీ ఇవ్వబోతోంది. ఇందులో కాజోల్ కూతురిగా సంయుక్త కనిపించబోతోంది. హిందీలో రూపొందుతున్న ఈ మూవీని తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లోనూ భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు.



# నటుడు ఆర్య ఇంట్లో ఐటీ దాడులు



చెన్నైలోని "సీ షెల్" రెస్టారెంట్లపై ఆదాయపు పన్ను శాఖ (ఐటీ) అధికారులు బుధవారం ఉదయం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ రెస్టారెంట్ చైన్‌తో గతంలో సంబంధాలున్న ప్రముఖ తమిళ నటుడు ఆర్య నివాసంలోనూ ఏకకాలంలో సోదాలు జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. అన్నా నగర్, వేలచ్చేరి సహా నగరంలోని పలు "సీ షెల్" రెస్టారెంట్ శాఖలలో ఉదయం నుంచే ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి.వివరాల్లోకి వెళితే.. ఈరోజు ఉదయం ఐటీ అధికారుల బృందాలు "సీ షెల్" రెస్టారెంట్ల కార్యాలయాలు, శాఖలకు చేరుకున్నాయి. అన్నా నగర్ బ్రాంచ్‌లో ఐదుగురికి పైగా అధికారులు రెండు వాహనాల్లో ఉదయం 8 గంటలకు చేరుకుని తనిఖీలు ప్రారంభించినట్లు తెలిసింది. పోలీసుల బందోబస్తు నడుమ ఐటీ అధికారులు ఈ సోదాలు నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో పూనమల్లి హై రోడ్ లో ఉన్న నటుడు ఆర్య నివాసంలో కూడా మరో ఐటీ బృందం సోదాలు చేపట్టింది.గతంలో నటుడు ఆర్య ఈ అరేబియన్ రెస్టారెంట్ చైన్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత ఆర్య ఈ రెస్టారెంట్లను కేరళకు చెందిన కున్హి మూసా అనే వ్యాపారవేత్తకు విక్రయించినట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే కేరళలో కున్హి మూసాకు సంబంధించిన ఆస్తులపై ఐటీ శాఖ నిఘా పెట్టిందని, ఆ విచారణలో భాగంగానే చెన్నైలోని ఈ రెస్టారెంట్లు, ఆర్య నివాసంపై దాడులు జరుగుతున్నాయని భావిస్తున్నారు.ప్రధానంగా రెస్టారెంట్ ఆర్థిక లావాదేవీలు, యాజమాన్య మార్పులకు సంబంధించిన అంశాలపై ఐటీ అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. నటుడు ఆర్య కేరళకు చెందినవాడైనప్పటికీ, "అరిన్తుమ్ అరియామలుమ్" సినిమాతో తమిళ చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసి, పలు విజయవంతమైన చిత్రాలతో స్టార్‌గా ఎదిగారు. ప్రస్తుతం ఆయన పా. రంజిత్ దర్శకత్వంలో "వెట్టువమ్" చిత్రంలో నటిస్తున్నారు. ఈ దాడులకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.


# ఏపీ హైకోర్టులో 'కన్నప్ప'కు ఊరట



మంచు మోహన్ బాబు, విష్ణు నిర్మించి, నటించిన కన్నప్ప చిత్రంలోని సన్నివేశాలు, పాత్రల పేర్లు బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు వెంకట శ్రీధర్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై నిన్న ఏపీ హైకోర్టు విచారణ జరిపింది.పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఈ నెల 27న చిత్రం విడుదల కానున్నందున ఆ ప్రక్రియను నిలువరించాలని కోరారు. ఇందుకు అంగీకరించని హైకోర్టు.. ప్రతివాదులైన కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి, సీబీఎఫ్ సీ, సీఈవో, సీబీఎఫ్ సీ ప్రాంతీయ కార్యాలయ అధికారి, ఏపీ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, దర్శకుడు ముఖేష్ కుమార్, నటులు మోహన్ బాబు, విష్ణు, కన్నెగంటి బ్రహ్మానందం, పి. వెంకట ప్రభుప్రసాద్, సప్తగిరిలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఆగస్టు 1కి వాయిదా వేసింది.సినిమా విడుదల అయ్యాక అభ్యంతరకర విషయాలు ఉంటే తొలగించేలా ఆదేశిస్తామని న్యాయమూర్తి పేర్కొన్నారు. దీంతో కన్నప్ప చిత్రం విడుదలకు హైకోర్టు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టయింది.

# మారుతి నెక్స్ట్ టార్గెట్ బన్నీ-చరణ్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో మారుతి సినిమా 'రాజాసాబ్' తీయడం అన్నది ఊహించనది. అనుకోకుండా ఈ కాంబినేషన్ సెట్ అయింది. కామెడీ నేపథ్యం గల హారర్ చిత్రాలను ప్రభాస్ లైక్ చేసే హీరో కావడంతో మారుతికి ఈ ఛాన్స్ దక్కిందన్నది కాదనలేని వాస్తవం. ఈ కాంబినేషన్ లో సినిమా ప్రచారం మొదలైన కొత్తలో కొన్ని విమర్శలు కూడా తెరపైకి వచ్చాయి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మారుతితో ఏ తరహా సినిమా తీస్తాడు? అన్నది ప్రధానంగా హైలైట్ అయింది. మెగా కాంపౌండ్ కు చెందిన మారుతి కి బన్నీ అవకాశం ఇవ్వకుండా ప్రభాస్ ఛాన్స్ ఇవ్వడం ఏంటనే సందేహం కూడా వ్యక్తమైంది. కారణాలు ఏవైనప్పటికీ మారుతికి దర్శకుడిగా మంచి అవకాశం ఇది. 'రాజా సాబ్' సక్సెస్ అన్నది అతడిని స్టార్ డైరెక్టర్ల జాబితాలో నిలబెట్టే చిత్రమవ్వాలి. ఇంత వరకూ మారుతి స్టార్ డైరెక్టర్ల జాబితాలో స్థానం సంపాదించని సంగతి తెలిసిందే. ఇప్పటి వరకూ కొంత మంది దర్శకులు మాత్రమే ఆ రేసులో ఉన్నారు.వాళ్లతోనే రామ్ చరణ్, ఎన్టీఆర్, బన్నీ, మహేష్ లాంటి స్టార్ హీరోలు సినిమాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి స్టార్లతో మారుతికి అవకాశాలు రావాలంటే రాజాసాబ్ సక్సెస్ అన్నది అత్యంత కీలకం. ప్రభాస్ పాన్ ఇండియా మార్కెట్ 2000 కోట్లపైనే. కానీ రాజాసాబ్ యూనివర్సల్ కాన్సెప్ట్ కాదు కాబట్టి ప్రభాస్ మార్కెట్ ఆధారంగా బేరీజు వేయడానికి లేదు. ఈ నేపథ్యంలో మారుతి తన కథా బలం...ప్రభాస్ ఇమేజ్ తో మెప్పించగలిగి మంచి వసూళ్లు సాధించిన చిత్రంగా అందించాలి. ఈ సినిమా బడ్జెట్ 400 కోట్లు అంటున్నారు. అలాగైతే సినిమా 1000 కోట్లు రాబట్టి. అప్పుడే మారుతి స్టార్ డైరెక్టర్ల లీగ్ లో చేరేది. బన్నీ...చరణ్ లతో సినిమాలు తీయాలన్నది మారుతికి ఎప్పటి నుంచో ఉన్న కల. ఆ కల సాకార మవ్వాలంటే? రాజాసాబ్ సక్సెస్ అత్యంత కీలకం



# '8 వసంతాలు' అలాంటి కథే: డైరెక్టర్ ఫణీంద్ర




పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. ఈ చిత్రానికి ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించారు. అనంతిక సునీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్‌ఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది. ఈ చిత్రం జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదల కానుంది.ఈ సందర్భంగా దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. "ఒక బలమైన స్త్రీ పాత్ర చుట్టూ కథను చెప్పాలని అనిపించింది. మా అత్తయ్యలు, ఇంట్లో, చుట్టుపక్కల చాలా బలమైన స్త్రీ పాత్రల మధ్య పెరిగాను. ఎప్పటినుంచో ఆ దృక్కోణం ఉంది. ఈ ఫిల్మ్ తో ఒక పూర్ణస్థాయి తీసుకోవాలనిపించింది. నేను రాసుకున్న పాత్రకు అనంతిక సరిగ్గా సరిపోయింది. కేవలం నటిగానే కాదు, దాదాపు 13 కళలలో ఆమెకు ప్రవేశం ఉంది. తనకి మార్షల్ ఆర్ట్ వచ్చు. శుద్ధి అయోధ్య పాత్రకు ఆమె పూర్తి న్యాయం చేసింది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా తన హుందాతనాన్ని కోల్పోకుండా ఉండే అమ్మాయి ప్రయాణం ఇది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆమె నిలదొక్కుకుంటుంది. ప్రేమ రెండు దశల్లో జరుగుతుంది. 19 ఏళ్లలో జరిగే ప్రేమ, 27 ఏళ్ల వయసులో జరిగే ప్రేమలో తనలో మానసికంగా ఉన్న తేడాను చాలా సున్నితంగా చూపించాలని అనుకున్నాను. హీరోయిన్ పాత్ర ఎన్ని కష్టాలు వచ్చినా మృదుత్వాన్ని కోల్పోదు. ఈ సినిమాను కాశ్మీర్, కన్యాకుమారి, ఊటీ, ఆగ్రా.. ఇలా చాలా అద్భుతమైన లోకేషన్స్‌లో షూట్ చేశాం. కథే సినిమాను అక్కడికి తీసుకెళ్లింది"అని అన్నారు.